http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 27 మే 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## ప్రపంచానికి భారత్ పవర్ చూపించాం

- మేడిన్ ఇండియా వస్తువులు ఉపయోగించాలి..వారి అభివృద్ధికి పాటు పడాలి
- రాజకీయ ప్రయాణంలో మే 26 ముఖ్యమైన రోజు
- రైల్వే రంగానికి కొత్త శక్తి
- ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక చర్య కాదు

# తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్!

- రాహుల్‌తో భేటీ.. మంత్రి వర్గ విస్తరణపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీ ఉండగా.. ఐదుగురిని భర్తీ చేస్తారని సమాచారం.
- బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఎస్సీ కోటాలో వివేక్ పేర్లు
- రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పేర్లు పరిశీలనలో
- కేబినెట్ విస్తరణపై మా అభిప్రాయాలు ఇప్పటికే చెప్పాం
- రేపో, మాపో టీపీసీసీ కార్యవర్గం ప్రకటన కూడా ఉంటుంది



ఢిల్లీ/హైదరాబాద్

తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గం కూర్పుపై ఢిల్లీలో వరుస సమావేశాలు జరుగుతున్నాయి. ఇప్పటికే కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీ ఉండగా.. ఐదుగురిని భర్తీ చేస్తారని సమాచారం. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉండగా.. బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఎస్సీ కోటాలో వివేక్ పేర్లు వినిపిస్తున్నాయి. - మిగతా3లో



## కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ నోటీసులు

- భారాస ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ-కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసు
- అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని బదులిచ్చిన కేటీఆర్
- “రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు
- సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం

హైదరాబాద్

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. భారాస ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని

## జడ్జి నోట్ల కట్టల వ్యవహారం.. ఆ లేఖలో వివరాలను బహిర్గతం చేయలేం

- కోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ రూపొందించిన నివేదికను బహిర్గతం చేయడం కుదరదు
- అందులో విషయాలను బహిర్గతం చేయాలంటూ ఆర్టీఐ వ్యవస్థ ద్వారా న్యాయస్థాన సమాచార అధికారికి దరఖాస్తు






## పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా?

- భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం
- ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నాం

నాగర్‌కర్నూల్

భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న



## మళ్లీ భయపెడుతున్న కరోనా..!

- దగ్గు, జలుబు ఉంటే టెస్ట్ చేయించుకోవాలా..?
- కరోనా జేఎన్.1 వేరియంట్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలు
- కరోనావైరస్ యొక్క ఇంక్యుబేషన్ పీరియడ్ 4-10 రోజులు
- గతంలో వచ్చిన కరోనా వేరియంట్ల తరహాలోనే ఈ వేరియంట్‌తో ఇన్ఫెక్షన్

# కొత్త పార్టీ ఖాయమా?

- ఎమ్మెల్సీ కవిత కీలక సమావేశం
- దామోదర్‌రావుతో పాటు బీఆర్‌ఎస్ లీగల్ సెల్ ఇంఛార్జ్ గండ్ర మోహన్‌రావు కూడా సమావేశం
- ఇటీవల తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.
- కవిత వ్యాఖ్యలపై పార్టీ అధినేత కేసీఆర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ప్రచారం

హైదరాబాద్

ఎమ్మెల్సీ కవిత కీలక సమావేశం ఆసక్తిగా మారింది. కవితతో బీఆర్‌ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు భేటీ అయ్యారు. దామోదర్‌రావుతో పాటు బీఆర్‌ఎస్ లీగల్ సెల్ ఇంఛార్జ్ గండ్ర మోహన్‌రావు కూడా సమావేశమయ్యారు. మూడు గంటలుపైగా కొనసాగిన ఈ సమావేశానికి.. కవిత కొత్త పార్టీ పెడుతుందన్న ప్రచారంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల తన తండ్రి - మిగతా3లో





## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ..!

- జ్యోతిని గతంలో ఐదు రోజుల రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.
- తాజాగా గడువు ముగిసిన నేపథ్యంలో కోర్టులో హాజరుపరిచారు
- ఇదిలా ఉండగా.. జ్యోతి మొబైల్ కాల్ వివరాలు తొలగించినట్లుగా పోలీసులకు

# ఈ 2న పంచాయతీ ఎన్నికలపై ప్రకటన

- ఆలస్యమైతే కాంగ్రెస్‌కు మరింత నష్టం.
- ఉన్నతాధికారులతో సీఎం భేటీ
- ఎన్నికల నిర్వహణపై సమాలోచన
- సన్నబియ్యం రేషన్‌కార్డులు రాజీవ్ యువవికాసంపైనే ఆశలు.
- ఆలస్యమైతే ఇంకా నష్టమనే భయం
- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వ పెద్దలు కీలక ప్రకటన చేయనున్నట్టు సమాచారం.




హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత జూన్ 5లోగా స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఎస్‌ఈసీ, నుంచి ఈ మే రకు ప్రకటన రావచ్చని పేర్కొన్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పీఆర్, కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రస్తావనకు వచ్చినట్టు తెలిసింది. పంచాయతీ ఎన్నికలు జరపాలని ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్నదని సీఎం తెలుపగా, ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసి ఉంచామని అధికారులు చెప్పినట్టు సమాచారం. బ్యాలెట్ పేపర్లు సైతం

# అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్‌ను ముంచెత్తిన వరద నీరు

ముంబై: ముంబై మునిగింది. దేశ ఆర్థిక రాజధాని వర్షాలతో అతలాకుతలమైంది. నైరుతి రుతు పవనాల ప్రభావంతో రాత్రి నుంచి ముంబైలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ముంబై మహానగరానికి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కుండపోతవానకు నగరం నరకంలా మారింది. రవాణా స్తంభించి పోయింది. రోడ్లు చెరువుల్లా మారడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన కూడళ్లలో భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాక్‌లపైకి వాన నీరు చేరడంతో రైల్వే సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. మే 10న ప్రారంభమైన వర్లీ మెట్రో స్టేషన్‌కు వరదనీరు పోటెత్తింది. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రైన్ వచ్చే వరకు, వచ్చిన తర్వాత ట్రైన్ లోపలికి వెళ్లేందుకు వినియోగించే స్టేషన్ గేట్ల వరకు మాత్రమే కాకుండా ప్లాట్‌ఫామ్‌లను నీరు ముంచెత్తింది. వెలుగులోకి వచ్చిన ఆ వీడియోల్లో ప్లాట్ ఫామ్ పూర్తిగా బురద నీటితో నిండిపోయి ఉండటాన్ని చూడొచ్చు. అంతేకాదు, మెట్రో లోపల తీసిన మరో వీడియోలో పైకప్పులో లీకేజీ కారణంగా ప్లాట్‌ఫారమ్‌పై నుండి నీరు ప్రవహించింది. భారీ ఎత్తున నీరు నిలిచిపోవడంతో మెట్రోసర్వీసులకు ఆటంకం ఏర్పడింది. అయితే, అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్‌లో వరదకు కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడమే కారణమని తెలుస్తోంది.



ముంబై మూడు లైన్ల అండర్‌గ్రౌండ్ మెట్రోస్టేష న్‌ను బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ నుండి వర్లిలోని ఆచార్య అత్రే చౌక్ వరకు సేవల్ని అందిస్తోంది. ఈ మెట్రో సేవలు ఈ నెల ప్రారంభంలో మే 10న అందుబాటులోకి వచ్చాయి. ఇటీవలే ప్రారంభమైన మెట్రోస్టేషన్‌ను వరద నీరు ముంచెత్తడంతో మౌలిక సదుపాయాల గురించి ప్రశ్నలు తలెత్తాయి.

# ప్రపంచానికి భారత్ పవర్ చూపించాం

దేశంలో దీపావళి, గణపతి సహా పండగ ఏదైనా సరే భారతదేశంలో తయారైన ఉత్పత్తులను ఉపయోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుజరాత్ దాహొద్‌లో లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ప్రజలు ఆదాయం సంపాదించి ముందుకు సాగాలంటే, ప్రతి భారతీయుడూ ఇక్కడి వస్తువులే వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మన దేశంలో తయారైన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్న వేళ, మనం దేశీయ ఉత్పత్తులను ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. రైల్వేలతో సహా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలకు చెందిన పలు ప్రాజెక్టులను మోదీ ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

**మోదీని ఎదుర్కోవడం**

ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక చర్య కాదని, ఇది మన భారతీయ విలువలు, భావాల వ్యక్తీకరణ అని మోదీ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదాన్ని ఆశ్రయిస్తున్న వారు మోదీని ఎదుర్కోవడం ఎంత కష్టమో కలలో కూడా ఊహించలేరని మోదీ చెప్పారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా గిరిజన గ్రామాల అభివృద్ధికి సాధికారత కల్పించడానికి అనేక కొత్త పథకాలను ప్రారంభించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తు చేశారు. గిరిజన నేత బిర్సా ముండా గౌరవార్థం గిరిజన గ్రామ ఉదయ్ అభియాన్'ను ప్రారంభించినట్లు తెలిపారు.



**రైల్వే రంగానికి కొత్త శక్తి**


దాహొద్ లో ప్రారంభించిన ప్లాంట్‌లో 9,000 హార్స్‌పవర్ విద్యుత్ లోకోమోటివ్స్ తయారు చేయబడతాయి. ఇవి 4,500 టన్నుల బరువును 120 కిలోమీటర్ల వేగంతో తీసుకెళ్లగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ ప్లాంట్‌లో తయారు చేయబడిన లోకోమోటివ్స్ భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైనవి కానున్నాయి. అలాగే, ఈ లోకోమోటివ్స్‌ను విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంతో తయారు చేయనున్నారు. తద్వారా ఇది "మేక్ ఫర్ వరల్డ్" కార్యక్రమానికి తోడ్పాటునివ్వనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సహా తదితరులు పాల్గొన్నారు.

**10 వేల ఉద్యోగాలు..**

ఈ లోకోమోటివ్స్ రెజెనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీతో రూపొందించబడ్డాయి. ఇవి శక్తి వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయి. అలాగే, డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ (కవచ్) వంటి ఆధునిక సాంకేతికతలు ఈ లోకోమోటివ్స్‌లో అమర్చబడ్డాయి. ఇవి రైల్వే భద్రతను మరింత పెంచుతాయి. ఈ ప్లాంట్ ప్రారంభంతో దాహొద్ ప్రాంతంలో దాదాపు 10,000 కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి. అందులో 3,500 ప్రత్యక్ష, 7,000 పరోక్ష ఉద్యోగాలు ఉంటాయి. ఈ ప్లాంట్ స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది.

# ఊపిరి పీల్చుకున్న నాసా : ఎవరీ యువరాజ్ గుప్తా

మట్టిలో పుట్టిన మాణిక్యాలకు మన దేశంలో కొదువ లేదు. చిన్న వయసులోనే అత్యద్భుతమైన నైపుణ్యంతో అబ్బుర పరచడమే కాదు, అరుదైన ఘనతను సొంతం చేసుకుంటారు. అలాంటి రత్నం లాంటి వ్యక్తి గురించి తెలుసుకుందామా. మహా మహా నిపుణులే కనిపెట్టలేని బగ్‌ను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒకప్పుడు తన పొరుగువారి %ఔఱ-ఖీఱ% ని హ్యాక్ చేసి దానితో ఆడుకునే ఆ పిల్లవాడు, నేడు %చీూూూ% వంటి ప్రపంచంలోని అతిపెద్ద అంతరిక్ష సంస్థ వెబ్‌సైట్‌ను సైబర్ దాడుల నుండి రక్షించాడు కాన్పూర్‌కు చెందిన యువరాజ్ గుప్తా తన సామర్థ్యాలతో ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచాడు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌కు చెందిన 11వ తరగతి విద్యార్థి యువరాజ్ గుప్తానేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) వెబ్‌సైట్‌లో తీవ్రమైన భద్రతా లోపాన్ని కనుగొన్నాడు. ఈ బగ్ ద్వారా, ఎవరైనా అధికారిక ఇమెయిల్ నుండి నకిలీ సందేశాలను పంపవచ్చు. ఎంతోమంది సైబర్ నిపుణులు ఈ లోపాన్ని పట్టుకోలేకపోయారు, కానీ యువరాజ్ దాన్ని గుర్తించడం విశేషంగా నిలిచింది. బగ్ బౌంటీ కార్యక్రమంలో దాదాపు రెండు వారాల పాటుప్రయత్నించిన , ఇక ఆశ వదిలేసుకుంటున్న సమయంలో ఒక రాత్రి అతను సబ్ డొమైన్‌లో లోపాన్ని కనుగొన్నాడు. దీనిపై సమగ్ర నివేదికను తయారు చేసి వీడియోతో పాటు నాసాకు పంపించాడు. ఇది మాత్రమే కాదు, అతను నకిలీ ఈమెయిల్స్, రహస్య సమాచారాన్ని చేరవేసే బగ్‌ల గురించి తెలియజేశాడు. యువరాజ్ గుప్తా సాధించిన ఈ ఘనతకు నాసా గుర్తించింది. యువరాజ్‌ను ప్రశంసా పత్రం , 'హాల్ ఆఫ్ ఫేమ్'లో స్థానం కల్పించి సత్కరించింది. కాన్పూర్‌లోని సరస్వతి విద్యా మందిర్ ఇంటర్ కాలేజీ (దామోదర్ నగర్)లో చదువుతున్నాడు . 10వ తరగతిలో 79.4 శాతం మార్కులు సాధించాడు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ, అతను యూట్యూబ్, ఆన్‌లైన్ కోర్సులు, పుస్తకాల ద్వారా ఎథికల్ హ్యాకింగ్‌పై పట్టు సాధించాడు. 6వ తరగతిలో ఉన్నప్పటినుంచీ సైబర్ సెక్యూరిటీపై ఆసక్తి పెంచుకున్నాడు. పట్టువదలకుండా ఎథికల్ హ్యాకింగ్‌లో నైపుణ్యాన్ని సాధించాడు. తాజాగా తన నైపుణ్యంతో నాసాను ఇంప్రెస్ చేయడం విశేషం. యువరాజ్ గుప్తా తండ్రి జై నారాయణ్ గుప్తా ఒక ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి. తల్లి కల్పనా గుప్తా గృహిణి. యువరాజ్ కు ల్యాప్ టాప్ ఇవ్వడానికి, అతని సోదరి స్కాలర్‌షిప్ , అతని తండ్రి పొదుపు మొత్తాన్ని కలిపి మొత్తం సిస్టంను సమకూర్చుకున్నాడట. దేశానికి డిజిటల్ భద్రతను అందించాలనే సంకల్పంతో ఉన్నామంటోంది యువరాజ్ కుటుంబం.



# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ..!

పాకిస్తాన్ కోసం గూఢచర్యానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై అరెస్టయిన యూట్యూబర్ జ్యోతిని పోలీసులు హిసార్ కోర్టుకు తరలించారు. సివిల్ జడ్జి సునీల్ కుమార్ కోర్టులో జ్యోతి మల్హోత్రాను హాజరుపరుచగా.. న్యాయమూర్తి ఆమెకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఆమెను హిసార్ సెంట్రల్ జైలు నంబర్-2లో ఉంచనున్నారు. ఇది మహిళల జైలు. విచారణ సమయంలో కోర్టు లోపల గేట్లు మూసివేశారు. భారీ పోలీసు బలగాలను మోహరించారు. జ్యోతిని గతంలో ఐదు రోజుల రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. తాజాగా గడువు ముగిసిన నేపథ్యంలో కోర్టులో హాజరుపరిచారు. ఇదిలా ఉండగా.. జ్యోతి మొబైల్ కాల్ వివరాలు తొలగించినట్లుగా పోలీసులకు నివేదిక అందింది. అయితే, ల్యాప్‌టాప్ నుంచి తొలగించిన డేటా కోసం ఫోరెన్సిక్‌కు పంపగా.. నివేదిక ఇంకా అందలేదని అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా.. పాక్ కోసం గూఢచర్యం చేసిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. పాకిస్తాన్ పర్యటనలో అక్కడి అధికారులు రాచమర్యాదులు చేసినట్లు తెలుస్తున్నది. లాహోర్‌లోని అనార్కలీ బజార్‌ని సందర్శించిన సమయంలో యూట్యూబర్‌కు ఏకంగా ఆరుగురు గన్‌మెన్లు ఏకే 47తో భద్రత కల్పించినట్లుగా తేలింది. స్కాట్లాండ్‌కు చెందిన ఓ యూట్యూబర్ వీడియోతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జ్యోతికి కల్పించిన సెక్యూరిటీని చూసి స్కాట్లాండ్ యూట్యూబర్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. 'కాలమ్ అబ్రాడ్' అనే యూట్యూబర్ స్కాటిష్ పౌరుడు కాలమ్ మిల్ గత మార్చి నెలలో పాక్‌లో పర్యటించారు. లాహోర్‌లోని ప్రసిద్ధ అనార్కలీ బజార్‌లో తిరుగుతుండగా.. అక్కడ కొందరు తుపాకులతో కనిపించారు. వారి చొక్కాలపై 'నో ఫియర్' అని రాసి ఉంది. వారితో జ్యోతి మల్హోత్రా వీడియో రికార్డ్ చేస్తూ కనిపించింది. కాలమ్ మిల్ తనను తాను పరిచయం చేసుకుని, పాకిస్తాన్‌కు రావడం ఇది ఐదోసారని చెప్పింది. జ్యోతి తాను భారతీయురాలినని పరిచయం చేసుకోగా.. పాక్ ఆతిథ్యంపై ప్రశ్నించా.. 'చాలా బాగుంది' అంటూ జ్యోతి బదులిచ్చింది. జ్యోతి మల్హోత్రా ముందుకు వెళ్తున్న సమయంలో ఆ సాయుధ వ్యక్తులు ఆమెతోనే ఉన్నారని కాలమ్ మిల్ గుర్తించి.. ఆమెకు తుపాకులతో అంత భద్రత కల్పించాల్సిన అవసరం ఏంటీ? అంటూ వీడియోలో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాలమ్ మిల్ ఎలాంటి భద్రత లేకుండా ఒక్కరే తిరగ్గా.. జ్యోతి మల్హోత్రాకు ఇంత భారీ భద్రత ఎందుకన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే, సాయుధులు యూనిఫాంలో లేనప్పటికీ మఫ్టీలో ఉన్న భద్రతా సిబ్బంది అయి ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ వీడియోతో జ్యోతికి పాకిస్తాన్‌లో ఎలాంటి పరిచయాలు ఉన్నాయో తెలుస్తున్నది. పాక్‌లో ఉన్నతస్థాయి పార్టీలకు హాజరై, అక్కడి భద్రత, నిఘా అధికారులను కలిసినట్లు అనుమానిస్తున్నారు. భారత్‌కు తిరిగివచ్చాక సైతం వారికి టచ్‌లో ఉన్నట్లు పోలీసుల విచారణలో ఆమె చెప్పినట్లు తెలుస్తున్నది.




## జడ్జి నోట్ల కట్టల వ్యవహారం.. ఆ లేఖలో వివరాలను బహిర్గతం చేయలేం



**న్యూఢిల్లీ:** ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ 'నోట్ల కట్టల' వ్యవహారంలో ఇవాళ కీలక మలుపు చోటు చేసుకుంది. కోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ రూపొందించిన నివేదికను బహిర్గతం చేయడం కుదరదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ వర్మ ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న టైంలో ఆయన అధికారిక బంగ్లాలో అగ్నిప్రమాదం చోటు చేసుకోగా.. మంటలర్పిన ఫైర్, పోలీస్ పోలీస్ సిబ్బందికి కాలిన నోట్ల కట్టలు కనిపించడం, ఆ వ్యవహారం బయటకు పొక్కడం సంచలనంగా మారింది. ఈ వ్యవహారంపై కోర్టు నియమించిన కమిటీ విచారణ జరిపి నివేదికను అందజేసింది కూడా. అయితే.. అందులో విషయాలను బహిర్గతం చేయాలంటూ ఆర్టీఐ వ్యవస్థ ద్వారా న్యాయస్థాన సమాచార అధికారికి దరఖాస్తు అందింది. అయితే సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఈ దరఖాస్తును తిరస్కరిస్తూ.. ఆర్టీఐ యాక్ట్‌లోని సెక్షన్ 8(1)(%వ%) కింద సమాచారం అందించలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో 2019 సంచలన తీర్పును న్యాయస్థానం ప్రస్తావించింది. సుభాష్ చంద్ర అగర్వాల్ కేసులో.. రాజ్యాంగ పరిధిలో గోప్యత హక్కు, సమాచార హక్కు ఈ రెండింటి సమతుల్యత అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది. మార్చి 14వ తేదీన జడ్జి ఊళ్లో లేని టైంలో బంగ్లాలో ఫైర్ యాక్సిడెంట్ చోటు చేసుకుని కాలిన నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ వ్యవహారంలో ఆరోపణలు రావడంతో ఆయన్ని అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అయితే అలహాబాద్ బార్ అసోషియేషన్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో.. బదిలీ చేసినప్పటికీ విధులేవీ ఆయనకు అప్పగించలేదు. అంతేకాదు.. మునుపెన్నడూ లేని రీతిలో ఆ ఇంట్లో బయటపడ్డ నోట్ల కట్టల ఫొటోలు, వీడియోలను సుప్రీం కోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి ఆసక్తికర చర్చకు దారి తీసింది. అటుపై మార్చి 22వ తేదీన జడ్జి వర్మ నోట్ల కట్టల వ్యవహారంపై అంతర్గత విచారణకు ముగ్గురు జడ్జిలతో కూడిన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మే 3వ తేదీన తుది నివేదిక రూపొందించగా.. ఆ మరుసటి రోజు ఆనాడు సీజేఐగా ఉన్న సంజీవ్ ఖన్నాకు నివేదిక అందజేసింది. దానిని సీజేఐ ఓ లేఖ ద్వారా రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి తెలియజేశారు. మరోవైపు తనపై వస్తున్నవి కేవలం ఆరోపణలేనని జస్టిస్ వర్మ మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు.

## మళ్లీ భయపెడుతున్న కరోనా!



గత నెలన్నరగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నది. ఇప్పటి వరకు నిర్వహించిన అధ్యయనాల్లో ఒమిక్రాన్ ఇతర వేరియంట్స్ కన్నా ఇన్ఫెక్షన్ రేటు ఎక్కువగా ఉన్నప్పటికీ.. తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉన్నట్లు నిపుణులు గుర్తించారు. అమెరికా, సింగపూర్ వంటి దేశాల్లో ఈ వేరియంట్ కారణంగా కేసులు వేగంగా పెరుగుతున్నట్లు తేలింది. ఆయా దేశాల్లో ఆసుపత్రుల్లో చేరిన రోగుల సంఖ్య పెరిగింది. ఈ వేరియంట్ కారనంగా జనవరిలో చైనాలో మరోసారి ఇన్ఫెక్షన్ పెరుగుదల ఉండవచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా జేఎన్.1 వేరియంట్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలను పెంచుతుంది. అయితే, భారత్‌లో పరిస్థితిని పరిశీలిస్తే.. గత రెండు, మూడురోజులుగా ఇన్ఫెక్షన్ కేసుల్లో తగ్గుదల ఉన్నట్లు తెలిసింది. 20 రోజుల కిందట రోజుకు 500-600 మందికి వైరస్ సోకగా.. ప్రస్తుతం రోజుకు సగటున 300 తగ్గింది. కొత్త వేరియంట్ కారణంగా గత నెల రోజుల నుంచి దేశంలో కొవిడ్ పరీక్షలు పెరిగాయి. అయితే, అందరూ కొవిడ్ పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత సమయంలో దగ్గు, జలుబు కారణంగా కేసులు పెరుగుతున్నాయని.. ఈ క్రమంలో ప్రతీది కొవిడ్ అనుకోవాల్సిన అవసరం లేదని తెలుపుతున్నారు. ప్రస్తుతం పలు రాష్ట్రాలు కొవిడ్ పరీక్షలకు సంబంధించి మార్గదర్శకాలను జారీ చేశాయి. వైరస్‌తో సోకిన తర్వాత లక్షణాలు అభివృద్ధి చెందేందుకు ఇంక్యుబేషన్ పీరియడ్ ఉంటుందని.. ప్రతి ఇన్ఫెక్షన్‌కు ఇంక్యుబేషన్ పీరియడ్ భిన్నంగా ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కోవిడ్ రోగులకు చికిత్స చేసే ఇంటెన్సివ్ కేర్ డాక్టర్ వినీత్ శ్రీవాస్తవ మాట్లాడుతూ.. కరోనావైరస్ యొక్క ఇంక్యుబేషన్ పీరియడ్ 4-10 రోజులు ఉంటుందని చెప్పారు. గతంలో వచ్చిన కరోనా వేరియంట్ల తరహాలోనే ఈ వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ కూడా లక్షణాలను చూపించడానికి చాలా సమయం పడుతుందన్నారు. సాధారణంగా ఇన్ఫెక్షన్ లక్షణాలు 6-8 రోజుల్లో మరింత స్పష్టంగా కనిపించడం జరుగుతుందన్నారు. కరోనా లక్షణాలు కూడా కనిపిస్తే.. ఇంక్యుబేషన్ పీరియడ్ వరకు వేచి ఉంటే.. పరీక్షల ఫలితాలు మెరుగ్గా ఉంటాయన్నారు.

## జూన్ 2న జేఈఈ ఫలితాలు

**కాన్పూర్ :** దేశ వ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన రెస్పాన్స్ షీట్‌లతోపాటు ప్రాథమిక ఆన్సర్ కీని తాజాగా ఐఐటీ కాన్పూర్ విడుదల చేసింది. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని వీటిని డైన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 18న రెండు షిఫ్టుల్లో జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష దేశ వ్యాప్తంగా నిర్వహించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి షిఫ్టు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో షిఫ్టులో ఈ పరీక్షలను ఐఐటీ కాన్పూర్ నిర్వహించింది. తాజాగా విడుదలైన ఆన్సర్ కీపై అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత తుది ఆన్సర్ కీని రూపొందిస్తారు. అనంతరం జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు తుది కీతోపాటు ఫలితాలు విడుదల చేయనున్నారు. అనతంరం జూన్ 3 సాయంత్రం 5 గంటలు జోసా కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తీర్ణులైన వారికి బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టు (ఏఏటీ 2025) పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్ష జూన్ 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఇప్పటికే ఐఐటీ కాన్పూర్ స్పష్టం చేసింది.

# తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్!



-మొదటిపేజీ తరువాయి

ఎస్టీ కోటాలో రామచంద్రనాయక్, బాలు నాయక్ పేర్లు పరిశీలనలో ఉండగా.. ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. ఈ అంశంపై రాహుల్‌తో కేసీ వేణుగోపాల్ సుదీర్ఘంగా చర్చించారన్నారు. కేబినెట్ విస్తరణపై మా అభిప్రాయాలు ఇప్పటికే చెప్పాం. రేపో, మాపో టీపీసీసీ కార్యవర్గం ప్రకటన కూడా ఉంటుందని ఆయన తెలిపారు. పీసీసీ కార్యవర్గ ఏర్పాటు, జై భీమ్ జై సంవిధాన తదితర అంశాలపై చర్చించానని మహేష్ గౌడ్ తెలిపారు. ఢిల్లీలో రాహుల్ గాంధీతో కేసీ వేణుగోపాల్, మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. మర్యాద పూర్వకంగా కుటుంబ సమేతంగా రాహుల్ గాంధీని కలిసానని.. తెలంగాణ రాష్ట్ర అంశాలను రాహుల్ గాంధీకి వివరించానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వీలైనంత త్వరగా క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేయాలని రాహుల్ గాంధీని కోరా.. త్వరగా చేస్తామని చెప్పారు. ఇవాళ, రేపటిలోగా పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఇప్పటికే ఒకటి రెండు, సార్లు మా అభిప్రాయాలను అధిష్టానానికి తెలిపాం. తెలంగాణ క్యాబినెట్‌లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని అధిష్టానాన్ని కోరాం" అని మహేష్ గౌడ్ వెల్లడించారు.

సామాజికవర్గాల వారీగా కసరత్తు

పీసీసీ కార్యవర్గం ఎంపికకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్టు ఆ పార్టీ వర్గాల తాజా సమాచారం. ఈ నెలాఖరున పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణను కూడా అధిష్టానం తేల్చేపనిలో ఉన్న ట్టు తెలిసింది. నీతి అయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటకు పైగా వీరి మధ్య చర్చలు సాగాయి. రేవంత్‌తో పాటు పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఉన్నారు.సోమవారం ఉదయం వేణుగోపాల్‌తో కలిసి రాహుల్‌గాంధీని కూడా సీఎం రేవంత్‌రెడ్డి కలువనున్నారని తెలిసింది. అలాగే మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అపాయింట్‌మెంట్ లభించడంతో మరో రెండు రోజుల పాటు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉంటారని తెలిసింది. మూడు రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన పీసీసీ అధ్యక్షు డు మహేశ్‌కుమార్‌గౌడ్ ఇప్పటికే పీసీసీ కార్యవ ర్గం ఎంపికపై తమ ప్రతిపాదనలను పార్టీ పెద్దల ముందు ఉంచినట్టు తెలిసింది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా కలిసి కార్యవర్గం ఎంపి క ప్రతిపాదనలపై మహేశ్‌కుమార్‌గౌడ్ చర్చించినట్టు తెలిసింది.పీసీసీ అధ్యక్షుడు, అధిష్ఠానం సంయుక్తంగా చేసిన కసరత్తుపై తుదిగా సీఎం రేవంత్‌రెడ్డితో అధిష్ఠానం చర్చించాక, పీసీసీ కా ర్యవర్గం, మంత్రివర్గ విస్తరణ రెండింటిపై స్పష్టత రానున్నదని ఈ వర్గాల సమాచారం. పీసీసీ కా ర్యవర్గం ఖరారు దాదాపు ఒక కొలిక్కి రావడంతో ఈ నెలాఖరున ప్రకటించే అవకాశం ఉన్నట్టు తె లిసింది. ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఈ మూడు పదవులలో ఉన్న సామాజిక వర్గాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ లో, ప్రభుత్వంలో ప్రాతినిధ్యం లభించని సామాజిక వర్గాలకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించబోతున్నట్టు తెలిసింది. ఎస్టీ, ఎస్సీ (మాదిగ), మైనార్టీ ఈ మూడు సామాజిక వర్గాలకు చెందిన వారికి వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం దక్కబోతున్నట్టు తెలిసింది. అలాగే కార్యవర్గంలో కీలకమైన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులుగా సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని కసరత్తు చేసినట్టు తెలిసింది.

వచ్చే నెలలో మంత్రివర్గ విస్తరణ?

పీసీసీ కార్యవర్గం ఎంపిక కొలిక్కి రావడంతో పార్టీ అధిష్ఠానం మంత్రివర్గ విస్తరణపై ఇక దృష్టి సారించినట్టు తెలిసింది. ఈ నెలఖారున పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించి, వచ్చే నెల జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం సూచనప్రాయంగా అంగీకరించినట్టు ఈ వర్గాల సమాచారం. మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించే అంశం వల్లనే జాప్యానికి కారణంగా చెబుతున్నారు.డిప్యూటీ సీఎం, స్పీకర్ రెండు కీలక పదవులు మాల సామాజిక వర్గానికి అవకాశం కల్పించడంతో కనీసం మంత్రివర్గంలో అయినా తమకు ప్రాధాన్యత కల్పించాలని మాదిగ సామాజిక వర్గం చేస్తోన్న డిమాండ్‌ను అధిష్ఠానం సీరియస్‌గా తీసుకొని ఆ దిశగా కసరత్తు చేస్తోన్నట్టు తెలిసింది. మంత్రివర్గంలో ఇప్పటికే మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రి దామోదర రాజనరసింహకు ప్రాతినిధ్యం కల్పించినప్పటికీ ఆయన తమ సామాజిక వర్గం కాదని ఆరుగురు మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేల వాదనతో అధిష్ఠానం ఏకీభవించినట్టు తెలిసింది. దీంతో మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే అంశంపై సందిగ్థత నెలకొన్నట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఢిల్లీకి వెళ్లిన సందర్భంగా ఆరుగురు మాదిగ ఎమ్మెల్యేలు మరోసారి తమ డిమాండ్‌పై అధిష్ఠానంతో చర్చించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. మరోవైపు అధిష్ఠానం పెద్దలకు కూడా లిఖిత పూర్వకంగా వారు లేఖ రాసారు.మంత్రివర్గ విస్తరణలో తమ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం లేఖ అందజేసిన విషయం తెలిసిందే. వీరిలో ఎమ్మెల్యేలు మందుల సామేల్ (తుంగతుర్తి), కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు), వేముల వీరేశం (నకిరేకల్), తోట లక్ష్మీకాంతరావు (జుక్కల్), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), కాలె యాదయ్య (చేవెళ్ల)లు ఉన్నారు. తమ కోటాలో మంత్రివర్గంలో ఉన్న దామోదర రాజనర్సింహ మాదిగ కాదని, ఆయనది ఉపకులమని వారు తమ లేఖలో పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గ జనాభా రాష్ట్రంలో 2011 జనగణన ప్రకారం 33 లక్షల మంది ఉన్నారని, మాలలకు డిప్యూటీ సిఎం, స్పీకర్ పదవి దక్కడంతో మంత్రివర్గంలో అయినా తమకు చోటు కల్పించాలని ఆ లేఖలో వారు పేర్కొన్నారు.

# టాలీవుడ్ పెద్దలు రాజకీయం

**హైదరాబాద్ :** టాలీవుడ్ పెద్దల తీరుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తికి గురయ్యారు. గత ప్రభుత్వం ఎంత వేధించినా.. ప్రస్తుత ప్రభుత్వం టాలీవుడ్ సమస్యల పట్ల ఎంతో సానుకూలంగా ఉంది. ఎలాంటి ప్రతిపాదన వచ్చినా అంగీకారం తెలియచేస్తోంది. అయినప్పటికీ టాలీవుడ్ ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దల పట్ల వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదమవుతోంది. సినీ పరిశ్రమ వైపు నుంచి కుట్రలు చేయడానికి కూడా వెనుకాడటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం సినీ పరిశ్రమను చూసే విధానం కూడా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీనంతటికి కారణం సినీ పరిశ్రమ పెద్దలే. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో టాలీవుడ్ చాలా సమస్యలు ఎదుర్కొంది. మినిమం టిక్కెట్ రేటును పది రూపాయలుగా ఖరారు చేశారు. అక్కడి నుంచి మెగాస్టార్ చిరంజీవి చేతులు జోడించి జగన్ ను వేడుకునే వీడియో విడుదల చేయడం వరకూ టాలీవుడ్ అనేక అవమానాలు ఎదుర్కొంది. టిక్కెట్ రేట్లు పెంచాలంటే.. హీరోలు వచ్చి వ్యక్తిగతంగా కలిసి దండాలు పెట్టుకుని వెళ్లాల్సిన అవసరం ఉండేదన్న విమర్శలు వచ్చాయి. చివరికి టిక్కెట్ రేట్లను పెంచడానికి అనేక షరతులు పెట్టారు. వ్యక్తిగతంగా వచ్చి కలిస్తేనే టిక్కెట్ రేట్లు పెంచుకోవడానికి జీవోలు వచ్చేవి.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సినీ పరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తోంది. ఇండస్ట్రీ గుర్తింపు ఇస్తామని కూడా ప్రభుత్వం టాలీవుడ్ పెద్దలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కొంత మంది టాలీవుడ్ పెద్దలు పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. అప్పటి నుంచి సినీ పరిశ్రమకు సంబంధించి ఎలాంటి అవసరాన్ని అయినా ప్రభుత్వం పరిష్కరిస్తోంది. టిక్కెట్ రేట్ల పెంపుదల జీవోలు ఇస్తోంది. షూటింగ్‌లకు అనుమతుల విషయంలో ఆలస్యం కావడం లేదు. స్వయంగా టాలీవుడ్ అగ్రహీరో డిప్యూటీ సీఎంగా ఉండటంతో సమస్యలు ఉండవనుకున్నారు. కానీ ఇప్పుడు కొంత మంది డిప్యూటీ సీఎం సినిమానే టార్గెట్ చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. థియేటర్లు యజమానుల చేతుల్లో లేవు. నలుగురు చేతుల్లోనే ఉన్నాయి. ఇప్పుడు ఆ నలుగురు కలిసి థియేటర్లు మూసేద్దామని ప్లాన్ చేశారు. అది కూడా పవన్ సినిమా ఎదురుగా ఉన్న సమయంలో. దీంతో కుట్రలేమిటో అర్థమైపోయింది. టాలీవుడ్ మీద గత ప్రభుత్వం కుట్రలు చేస్తోంటే.. ఈ ప్రభుత్వంపై టాలీవుడ్ పెద్దలే కుట్రలు చేస్తున్నారన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై స్పష్టమైన అవగాహన ఉండటంతో పవన్ కల్యాణ్ కూడా అసహనానికి గురవుతున్నారని అంటున్నారు. అందుకే తమకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనుకున్నారని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తున్నారు. థియేటర్ల విషయంలో చర్యలకు పవన్ సిద్ధమయ్యారు. ఇప్పటి వరకూ టాలీవుడ్ పెద్దలంతా కలిసి చంద్రబాబును కలవకపోవడంతో వారి ఇంటెన్షన్ ఏమిటో తెలిసిపోతుందని అంటున్నారు. ఏపీ ప్రభుత్వం పట్ల సినిమా పెద్దలు వ్యవహరిస్తున్న తీరు చూసిన తర్వాత చాలా మంది.. జగన్ లా ఉంటేనే సినిమవాళ్లకు తిక్క కుదురుతుదంని మంచిగా ఉంటే ఇలాగే రాజకీయ కుట్రల్లో భాగమవుతాం టారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ మొత్తం నలుగురి చేతుల్లో ఉందని..వారంతా కలిసి ఈ పనులు చేస్తున్నారని అంటున్నారు. టాలీవుడ్ నిర్మాతలు అడిగినట్టు టికెట్ రేట్స్ పెంచుతూ... అడిగినన్ని షోలకు అనుమతులు ఇవ్వడంలో పవన్ కళ్యాణ్ ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా ముందుకు వెళుతుంటే... ఆయన సినిమా విడుదల సమయంలో అడ్డంకులు సృష్టించడం పట్ల ఘాటుగా స్పందించారు. టాలీవుడ్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను స్వీకరించినట్టు తెలిపారు. అలాగే, థాంక్స్ చెప్పారు. ఇప్పటినుంచి వ్యక్తిగత హోదాలో వచ్చే టాలీవుడ్ నిర్మాతలను కలిసేది లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎటువంటి చర్చలకు తావు లేదని స్పష్టం చేశారు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తామని వివరించారు. సినిమా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ తీసుకు రావాలని పవన్ కళ్యాణ్ డిసైడ్ అయ్యారు. థియేటర్ల ఆదాయం, వాటి వసతుల మీద నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక గ్రూపుగా ఏర్పడి చేస్తున్న వ్యవహారాలతో పాటు ప్రేక్షకులు పెడుతున్న టికెట్ రేటు, అందుకు పొందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాలను సంబంధిత అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే చర్చించారు" అని ఏపీ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది. థియేటర్లు లీజుకు తీసుకున్న వ్యక్తుల నుంచి పన్ను సక్రమంగా వస్తుందా? లేదా? టికెట్ రేట్స్ పెంచినప్పుడు అందుకు తగ్గట్టుగా పన్ను కట్టారా? లేదా? అనేది చూడమని ఆదేశించారు. పార్కింగ్ ఫీజ్ నుంచి పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ వరకు ఎక్కువ రేటుకు అమ్మడం పట్ల అధికారులు తనిఖీలు చేయాలని ఆదేశించారు.

# ఆ నలుగురిపైనే చర్చ అంతా

**హైదరాబాద్ :** తెలుగు సినిమా ఇండస్ట్రీలో ప్రొడ్యూస్ చేయడం నుంచి ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ వరకు అన్ని రంగాల్లో ఉన్న నిర్మాతలు కొందరు ఉన్నారు. అయితే... సురేష్ బాబు, అల్లు అరవింద్, దిల్ రాజు, ఏషియన్ సునీల్ – ఈ నలుగురు మిగతా నిర్మాతలకు చాలా అందనంత ఎత్తులో ఉన్నారు. సురేష్ బాబు చేతిలో రామానాయుడు స్టూడియో ఉంది. ఫిల్మ్ షూటింగ్స్ అండ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ అందులో చేసుకోవచ్చు. 'మిస్ ఇండియా' సినిమాలో కీర్తి సురేష్ రెస్టారెంట్ పెడతారు కదా... అమెరికాలో! ఆ సెట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో వేశారు. 'టాక్సీవాలా'లో విజయ్ దేవరకొండ గ్యారేజ్ సెట్ కూడా సేమ్ ప్లేస్‌లో వేశారు. ఎన్నో సినిమాల్లో బస్ స్టాప్ సీన్స్ రామానాయుడులో తీశారు. అక్కడ ప్రివ్యూ థియేటర్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ చేసుకోవడానికి అవసరమైన సరంజామా ఉంది. సురేష్ బాబు దగ్గర డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థతో పాటు లీజుకు తీసుకున్న థియేటర్లు ఉన్నాయి.ఏషియన్ సునీల్ విషయానికి వస్తే... మహేష్ బాబు (ఏఎంబీ), అల్లు అర్జున్ (ఏఏఏ) వంటి స్టార్ హీరోల భాగస్వామ్యంతో మల్టీప్లెక్స్‌లు స్టార్ట్ చేశారు. రవితేజతో వనస్థలిపురంలో ఒక మల్టీప్లెక్స్ కడుతున్నారు. మరికొంత మంది హీరోలతో అటువంటి వెంచర్స్ (మల్టీప్లెక్స్)లు ప్లాన్ చేశారు. ఎగ్జిబిషన్ సెక్టార్‌లో ఏషియన్‌కు బలమైన వ్యవస్థ ఉంది. గతంలో తెర వెనుక ఉన్న ఏషియన్ సునీల్, కొన్ని సంవత్సరాలుగా నిర్మాణంలోనూ అడుగు పెట్టారు. నాగచైతన్యతో 'లవ్ స్టోరీ', నాగార్జునతో 'ది ఘోస్ట్' తీశారు. ఇప్పుడు ధనుష్ – నాగార్జునల 'కుబేర' తీస్తున్నారు.మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, అగ్ర నిర్మాత 'దిల్' రాజు గురించి చెప్పాల్సిన అవసరం లేదు... భారీ బడ్జెట్ ఫిలిమ్స్ నుంచి కాన్సెప్ట్ ఒ కంటెంట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ వరకు అన్నీ చేస్తున్నారు. ఇద్దరికీ డిస్ట్రిబ్యూషన్‌లో బలమైన నెట్వర్క్ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోలెడు థియేటర్లు వాళ్ళ చేతుల్లో ఉన్నాయి.టాలీవుడ్ ఇండస్ట్రీలో 'ఆ నలుగురు' అంటే వినిపించేది వీళ్ళ పేర్లే. గతంలో నట్టి కుమార్ వంటి నిర్మాతలు 'ఆ నలుగురూ' థియేటర్లను తమ గుప్పెట్లో పెట్టుకుని చిన్న సినిమాలకు ఇవ్వడం లేదని ఆరోపణలు చేసిన రోజులు ఉన్నాయి. అయితే చిన్న సినిమాలకు థియేటర్లు ఇచ్చినా ప్రేక్షకులు రావడం లేదని అగ్ర నిర్మాతలు చెబితే సమంజసం అనిపించింది కనుక ఎక్కువ విమర్శలు రాలేదు. నట్టి కుమార్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం కలగలేదు. ఇప్పుడు ఏకంగా పవన్ కళ్యాణ్ సినిమా విడుదలకు అడ్డుపడుతున్నారనే ప్రచారం మొదలైంది. దాంతో ఇప్పుడు ఈ వ్యవహారం వేడెక్కింది.డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో 'దిల్' రాజు, అల్లు అరవింద్, ఏషియన్ సునీల్, సురేష్ బాబు కొన్నేళ్లుగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. వాళ్ళ దగ్గర ఎక్కువ థియేటర్లు ఉన్నాయి. సొంతంగా కట్టుకున్నవి కొన్ని అయితే... లీజుకు తీసుకుని మెయింటైన్ చేస్తున్నవి మరికొన్ని.గతంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉండేది. కానీ, ఇప్పుడు సురేష్ బాబు – ఏషియన్ సునీల్ కలిసి సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. దిల్ రాజు ఒక్కోసారి వీళ్ళతో కలిసి సినిమాలు కొని విడుదల చేస్తారు. మెజారిటీ తమిళ్ డబ్బింగ్ సినిమాలు రిలీజ్ చేసేది వీళ్ళే. అల్లు అరవింద్ కూడా కొన్ని సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. 'కాంతార'ను తెలుగులో విడుదల చేసింది ఆయనే. 'బేబీ', 'పొలిమేర 2' వంటి సినిమాల విడుదల వెనుక ఉన్నది ఆయన గీతా ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూషన్. ప్రొడ్యూస్ చేసినవి కావచ్చు... డిస్ట్రిబ్యూట్ చేసేవి కావచ్చు... తమ తమ సినిమాలు థియేటర్లలోకి వచ్చేటప్పుడు ఒక విధంగా, తమ సినిమాలు లేనప్పుడు మరో విధంగా 'ఆ నలుగురు' వ్యవహరిస్తారని పేరుంది. ఏషియన్ సునీల్ ప్రొడ్యూస్ చేస్తున్న 'కుబేర' జూన్ 20న విడుదలకు సిద్ధమైనా... ఆ సినిమాను పక్కన పెడితే డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో తమకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం కోసం మిగతా మిత్రులతో కలిసి థియేటర్స్ బంద్ వ్యవహారాన్ని ముందుకు తెచ్చారని ఇండస్ట్రీలో గుసగుస. 'ఆ నలుగురు' వీళ్ళేనని ఎవరూ పైకి చెప్పరని, అది అందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్ అని ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇప్పుడు ఏకంగా ఏపీ సినిమా టోగ్రఫీ మంత్రి నుంచి 'పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు విడుదలకు ముందు థియేటర్లు బంద్ చేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారని వార్తలు వస్తున్నా యి' అంటూ స్టేట్మెంట్ రావడం గమనార్హం. మరి పవన్ క్యాంపు పేర్కొంటున్న 'ఆ నలుగురు' వీళ్లేనా? కాదా? అనేది తెలియాల్సి ఉంది.

## పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా?

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. "ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటుంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నాం." అని భట్టి విక్రమార్క అన్నారు.

## కొత్త పార్టీ ఖాయమా?

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఎల్కతుర్తిలో గత నెల 27న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చిన స్పందన, తన తండ్రి కేసీఆర్ ప్రసంగం తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ పార్టీలో కలకలం రేపిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ కవిత లేఖ, ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి. అయితే, కవిత వ్యాఖ్యలపై పార్టీ అధినేత కేసీఆర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ప్రచారం జరిగింది. 'కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దెయ్యాలు'ఉన్నాయంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ పరోక్ష వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు నిన్న(ఆదివారం) ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లిన కేటీఆర్.. తన తండ్రి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కవిత లేఖపై చర్చ జరిగినట్లు సమాచారం. కవిత లేఖ నేపథ్యంలో ఇద్దరి భేటీపై ఆసక్తి నెలకొంది. పార్టీలో అంతర్గతంగా మాట్లాడుకోవాల్సిన అంశాలను బహిరంగపరిచి క్యాడర్‌ను గందరగోళానికి గురి చేశారని కేసీఆర్‌కు కేటీఆర్ వివరించినట్టు సమాచారం.

## ఈ 2న పంచాయతీ ఎన్నికలపై ప్రకటన

-మొదటిపేజీ తరువాయి

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇతర ముఖ్య అధికారులతో మాట్లాడినట్టు అధికారవర్గాలు సైతం వెల్లడించాయి. ఏ సమయంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడవచ్చని, సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపాయి.

**ఆలస్యమైతే మరింత నష్టం?**

రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది. కేంద్రం, 15వ ఫైనాన్స్ నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన నిలిచింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి 15 నెలలు దాటింది. అయినా, ఎన్నికలు నిర్వహించక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామీణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇంకా ఆలస్యమైతే మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందని ప్రభుత్వ పెద్దలకు ఫీడ్‌బ్యాక్ అందింది. ఫలితాలు ఎలా వచ్చినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వ పెద్దల వద్ద మొర పెట్టుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు తమ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్తారని, తమపై కాస్త ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు. వెంటనే ఎన్నికలకు వెళ్లాలని కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి కూడా తీసుకొస్తున్నట్టు తెలిసింది. సన్నబియ్యం, రేషన్‌కార్డుల పంపిణీ, యువవికాసం వంటి పథకాల అమలు అంశం కలిసి వస్తుందని కూడా హస్తం నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఆ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం డిప్యూటీ సీఎం పలు సూచనలు ఇచ్చారు.

## కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. "రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. 24 గంటల క్రితమే ప్రధాని సహా భాజపా అగ్రనేతలను రేవంత్ కలిశారు. ఇవాళ నాకు ఏసీబీ నుంచి నోటీసులు వచ్చాయి. మనీలాండరింగ్‌లో రేవంత్ ప్రమేయంపై భాజపా నుంచి ఒక్క మాట కూడా లేదు. రేవంత్‌రెడ్డి నాయకుడిగా, పాలకుడిగా విఫలమయ్యారు. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు ఆయన తెలిపారు.

**కేటీఆర్‌కు అండగా ఉంటాం: హరీశ్‌రావు**

ప్రతీకార రాజకీయాలు రేవంత్‌రెడ్డి అభద్రతా భావానికి స్పష్టమైన సంకేతాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కల్పిత కేసులు న్యాయస్థానాల్లో నిలవబోవని, ప్రజామోదాన్ని పొందవని చెప్పారు. కేటీఆర్‌కు అండగా నిలుస్తామని, సత్యమే గెలుస్తుందని తెలిపారు.

## దూరం ఆధారంగా టోల్...



**ముంబై :** కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణాన్ని సరళీకృతం చేసేందుకు కొత్త టోల్ విధానంపై పనిచేస్తోంది. హైవేలపై ట్రాఫిక్ జామ్ కాకుండా టోల్ వసూలు విషయంలో అనేక సంస్కరణలు తీసుకువస్తోంది. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుకు కూడా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో మరో వినూత్న విధానం అందుబాటులోకి తెచ్చిందిదేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రాష్ట్ర ఎక్స్‌ప్రెస్‌వేలపై అపరిమితంగా ప్రయాణించేందుకు కేంద్రం కొత్త, వినూత్న విధానం అందుబాటులోకి తెచ్చింది. ఈ విధానం కింద, వాహనదారులు వార్షికంగా 3 వేల ??పాయలు చెల్లించి ఏడాదిపాటు టోల్ చెల్లించకుండా ప్రయాణం చేయవచ్చు. ప్రతి టోల్ గేట్ వద్ద విడిగా ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకపోవడం వల్ల, ఈ పథకం వాహనదారులకు సమయం, ఖర్చు ఆదా చేస్తుంది. ప్రస్తుత ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థతో ఈ ప్యాకేజీ అనుసంధానం అవుతుంది, కాబట్టి అదనపు డాక్యుమెంట్లు అవసరం లేదు. ఫాస్ట్‌ట్యాగ్‌ను రీఛార్జ్ చేయడం ద్వారా ఈ సౌలభ్యాన్ని పొందవచ్చు. ఈ విధానం దీర్ఘకాలిక ప్రయాణికులు, వ్యాపారవేత్తలకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.వార్షిక ప్యాకేజీతోపాటు, దూరం ఆధారిత టోల్ విధానం కూడా ప్రవేశపెట్టనుంది. ఈ విధానంలో, 100 కిలోమీటర్ల దూరానికి 50 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. స్థానికంగా తరచూ ప్రయాణించే వాహనదారులు, చిన్న వ్యాపారులు ఈ ఎంపికతో ఆర్థిక భారం తగ్గించుకోవచ్చు. ఈ విధానం టోల్ చెల్లింపుల్లో పారదర్శకతను పెంచడమే కాక, టోల్ గేట్ల వద్ద రద్దీని తగ్గించడానికి దోహదపడుతుంది. అయితే, గతంలో ప్రతిపాదిత 30 వేల రూపాయలతో 15 ఏళ్లపాటు అపరిమిత ప్రయాణం అనే జీవితకాల ఫాస్ట్‌ట్యాగ్ ఆలోచనను ప్రభుత్వం విరమించుకుంది. దీనిని అమలు చేసే అవకాశం లేదని తెలుస్తోంది.ఈ కొత్త టోల్ విధానం జాతీయ రహదారులపై ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని పెంచుతుందని అధికారులు ఆశిస్తున్నారు. ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థ ద్వారా టోల్ సేకరణ సులభతరం కావడంతో, రహదారి నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు సమకూరుతాయి. ఈ పథకం రాష్ట్రాల సమన్వయంతో త్వరలో అమలులోకి రానుంది, ఇది విజయవంతమైతే రాష్ట్ర రహదారులకు కూడా విస్తరించే అవకాశం ఉంది. ఈ విధానం వాహనదారులకు ఆర్థిక సౌలభ్యం కల్పించడమే కాక, రహదారి రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మారుస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఈ పథకం అమలులో సాంకేతిక సమస్యలు, రాష్ట్రాల మధ్య సమన్వయం వంటి సవాళ్లను అధిగమించాల్సి ఉంటుంది.

# సంపాదకీయం

## కౌలు రైతులపై శీతకన్ను

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులు (%ఖీుతీఎవతీం%) తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. భూమిపై కౌలు హక్కులు లేకపోవటం వలన ప్రభుత్వ పథకాలకు, పంట నష్ట పరిహారాలకు, సంస్థాగత రుణాలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా కౌలు భూమిని పొందటం భూకామందుల ఇష్టాలపై ఆధారపడవలసి వస్తున్నది. భారతదేశం వ్యవసాయిక దేశమని, వ్యవసాయం దేశానికి ఆయువు పట్టని పాలక పార్టీలతోపాటు ప్రతిపక్ష పార్టీలు నిత్యం జపించే మాటలుగా ఉన్నాయి. నేటికీ అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం పరిస్థితి, వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం ఎడల పాలక పార్టీలు అనుసరిస్తున్న విధానాలు నేడు దేశంలో, రాష్ట్రంలో చర్చించాల్సిన అంశంగా ఉంది. వ్యవసాయానికి సేద్యపు భూమి పునాదిగా ఉంది. ఆ భూమి సేద్యం చేసే వారి వద్ద ఉందా లేక సేద్యం చేయని వారి వద్ద బందీగా ఉందా అన్నదే కీలక అంశం. ఈ అంశమే వ్యవసాయ రంగం స్వరూపాన్ని తెలియచేస్తుంది. అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా భూసంబందాల్లో మౌలిక మార్పులు జరగలేదు. భూసంస్కరణ చట్టాలు పేదలకు భూములు పంచడంలో విఫలమై అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సేద్యం చేసి పంటలు పండించే కౌలురైతుల, పేదరైతులకు సాగు భూమి లేదు. సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ జరిగింది. ఫలితంగా సేద్యం పై మక్కువ ఉన్న పేదలు భూకామందుల వద్ద భూమిని కౌలుకి తీసుకుని కౌలు దారులుగాను మరి కొందరు కూలీలుగా మారి భూకామందుల దోపిడీకి గురవుతున్నారు. అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో గ్రామీణ జనాభాలో 35% కౌలు రైతులే. కౌలుదారుకి సాగుదారుగా గుర్తింపు లేని పరిస్థితుల్లో దేశంలోని అనేక రాష్ట్రాల్లో హక్కుల కోసం,సేద్యపు భూమి కోసం కౌలు రైతులు, గ్రామీణ పేదలు ఆందోళనా పోరాటాలు చేశారు. ఈ పోరాటాలు కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్ రూపం తీసుకున్నాయి. వాటిల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కౌలుదారీ సంస్కరణలు, భూసంస్కరణలు చేపట్టక తప్పలేదు. కేంద్ర ప్రభుత్వ కౌలుదారీ సంస్కరణల్లో భాగంగా 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం చేయబడింది. ఈ చట్టానికి ముందు వరుసగా ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్న వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి వారికి భూమిపై హక్కులు కల్పించారు. సేద్యపు అవసరాల కోసం భూమిని తనకా పెట్టే హక్కు కూడా చట్టం కల్పించింది. నిబంధనల ప్రకారం కౌలు చెల్లించినంత కాలం కౌలుదారుగా కొనసాగుతాడు. కౌలు దారుకి కల్పించిన హక్కులతోపాటు భూయజమాని సొంత సేద్యం చేసుకునే హక్కు చట్టం కల్పించబడింది. దీన్ని ఉపయోగించుకుని భూకామందులు సొంత సేద్యం పేరుతో భూమి నుంచి కౌలుదారులను తొలగించారు. చివరికి కౌలు విధానం రాత పూర్వకం నుండి నోటి మాటకు మారింది. కౌలు రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. ఆచరణలో కౌలుదారీ చట్టం నిరుపయోగంగా మారింది. 1956లో రాష్ట్రాల పునర్వ్యస్థీకరణ చట్టం వచ్చింది. దేశంలోని రాష్ట్రాల సరిహద్దులు మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంగా ఏర్పడింది. 1956 లో ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం ఆనాటి ప్రభుత్వం చేసింది. ఇది ఆంధ్రా ప్రాంతానికే పరిమితం. తెలంగాణలో 1950 కౌలుదారీ చట్టమే అమల్లో ఉంది. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో తెచ్చిన కౌలుదారీ చట్టంలో లైసెన్స్ పొందిన కౌలు రైతులకు సంవత్సర ప్రాతిపదికన అర్హత కార్డులు ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణలో అప్పటికి ఉన్న 17.4 లక్షల కౌలు రైతుల్లో 6.8 లక్షల మంది అర్హత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా 2011- 12లో 5.1 లక్షల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. 2012-13లో 4.1 లక్షల మంది కౌలుదారులకే కార్డులు పరిమితమయ్యాయి. ఈ కార్డులు కూడా బ్యాంకుల నుంచి కౌలు రైతులకు పంట రుణాలు అందించలేక పోయాయి. అందుకు కారణం రైతుల అనుమతి పత్రం లేకపోవటమే. ఈ చట్టం కూడా కౌలు రైతులను మభ్యపెట్టి వారి సమస్యలను పక్కదారి పట్టించేందుకు తెచ్చిందే. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన కెసిఆర్ అసలు కౌలు రైతులనే గుర్తించలేదు. ఇది ఫ్యూడల్ అహంకారంనుంచి వచ్చిందే. రేవంతరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల పరిష్కార విధానాలు చేపట్టలేదు. తెలంగాణలో 2021 - 22లో వ్యవసాయ గణాంకాల లెక్కల ప్రకారం 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం కమతాల సంఖ్య 64 లక్షలు. అందులో దాదాపు 22 లక్షల కమతాలు కౌలు రైతులవే. వారి సాగు చేస్తున్న భూమి 42% గా ఉంది. ప్రతి ముగ్గురు రైతుల్లో ఒకరు కౌలురైతే. 91% కౌలు చెల్లింపు నగదు రూపంలో ఉండగా, 7.5 శాతం పంట రూపంలో చెల్లిస్తున్నారని, 38.3% ఒప్పంద సమయంలోనే పూర్తిగా కౌలు చెల్లిస్తుంటే, 20.5% సగం కౌలు ముందు సగం తర్వాత చెల్లిస్తున్నారని, 41% కౌలు పంట కోతల తర్వాత చెల్లిస్తున్నారని రైతు స్వరాజ్ వేదిక స్టడీ తెలియచేస్తున్నది. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య, కౌలు భూమి విస్తీర్ణం నిరంతరం పెరుగుతూ ఉంది. అత్యధిక మంది కౌలుదారులు ముందుగానే కౌలు డబ్బులు చెల్లించి భూమి సాగు చేస్తున్నారు. పంట నష్టపోయిన సందర్భంలో ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోతున్నారు. భూమిని కౌలుకు ఇవ్వటం ప్రోత్సహించాలని ప్రపంచ బ్యాంక్ చెప్పినందుకు భారతదేశ రాష్ట్ర ప్రభుత్వాలు, భూసంస్కరణలు అమలు జరపకుండా భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నారు. దీన్ని సమర్థించుకోవటానికి చిన్న కమతాల వ్యవసాయం లాభదాయకం కాదని, ఉత్పాదక పెరగదనే ప్రచారం ప్రారంభించారు. వాస్తవంగా చిన్న కమతాల వల్లే ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని అనేక సర్వేలు వెల్లడించాయి. మోడీ ప్రభుత్వ సూచనల మేరకు నీతిఆయోగ్ భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం మెరుగు పరచటం కోసమంటూ 2016లో వ్యవసాయ భూమి కౌలుపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. ఈ నమూన చట్టంలో ప్రభుత్వ అందించే అన్ని రకాల సహాయాలకు కౌలురైతులు అర్హులు అయ్యే విధంగా చట్టం రూపొందించినట్లు చెప్పింది. యజమానికి పూర్తి భద్రత కల్పిస్తూ, కౌలు రైతుకు భూమిపై ఎటువంటి హక్కు ఉండదని, దీర్ఘకాలికంగా భూమిని కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమిని పొందలేడని, ఎలాంటి సమయంలోనైనా కౌలుదారుని ముందుగా హెచ్చరించి కౌలు రద్దు చేసుకోవచ్చని నమూన చట్టంలో పేర్కొన్నారు. భూపంపిణీ గురించి చట్టంలో ప్రస్తావనే లేదు. గత కౌలుదారీ చట్టాల్లోనూ, నీతిఆయోగ్ నమూనా చట్టంలో గాని కౌలురైతుకు ఎటువంటి హక్కులు లేవు. భూయజమాని ఇష్టాయిష్టాలపై భూమి కోసం కౌలు రైతు ఆధారపడి ఉండాలి. ఇలాంటి చట్టాలు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించవు. మానవ మనుగడకు వ్యవసాయం ప్రధాన జీవనాధారం. అలాంటి వ్యవసాయంలో ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతాంగం పరిస్థితి ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సేద్యపు ఖర్చులు ఎక్కువ కావటం, అందుకు అనుగుణంగా పంటలకు ధరలు లభించకపోవటం, సంస్థాగత రుణాలు అందక అధిక వడ్డీలకు అప్పులు చేయటం, ప్రభుత్వం ప్రకటించే పరిహారాలు అందకపోవటం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబంపై 1,53,113 ఉండగా, కౌలు రైతు కుటుంబాలు మాత్రం సగటున 2.70 లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నారు. ఇందులో రెండు లక్షలు ప్రైవేట్ వ్యక్తుల నుండి అధిక (24% నుండి 60% వరకు) వడ్డీలకు అప్పులు తీసుకున్నారు. రైతుల ఆత్మహత్యల్లో కూడా కౌలు రైతులు సంఖ్య ఎక్కువగానే ఉంది. పాలక ప్రభుత్వాలన్నీ భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడుతూ పేద, కౌలు రైతుల వ్యతిరేక విధాలు అనుసరిస్తూ ఉన్నాయి. ప్రభుత్వాలు చేసిన కౌలు చట్టాలన్నీ అందుకు అనుగుణంగానే ఉన్నాయి. ఈ చట్టాలేవి కౌలు రైతుల సమస్యలు పరిష్కరించలేక పోయాయి.

# శనీశ్వర పూజతో అంతా శుభమే



"నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం! ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్" ! భారతీయుల జ్యోతిష శాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు మరియు కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్న గ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనై: క్రమతీతి అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృద్ర వాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికరమయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూప బోతున్నాడో అని నిరూపించడానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమ ధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు వారి వారి కర్మ ఫలములను బట్టి జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపు కుంటారు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసుకో లేక, పార్వతీ దేవి తన కుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని బ్రహ్మ వైవర్త తదితరాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాసమాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టు కున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళు ్ళ, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినపప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగిపోతాయి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయ కారిగా ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

# కల్వకుర్తితో అనుబంధం ఉంది









## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం ఖానాపూర్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి భూమి పూజ చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తలకొండపల్లిలో ఎనిమిది 33.11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్లలకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క,ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీచందర్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబే ద్దుల్లా కొత్వాల్, మేఘ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గంతో 1980 నుండి అనుబంధం ఉంది.అని అప్పట్లో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ తో మాజీ ఎమ్మెల్యే రుక్మారెడ్డి ని గుర్తు చేశారు.200 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు. త్వరలో రాష్ట్రంలో 44 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం.రైతుల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం.132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ త్వరలో మంజూరు చేస్తాం.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతి సాగు నీరు ప్రాజెక్టులు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. రైతుల కోసం బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే.22 వేల కోట్ల తో రుణమాఫీ. మహిళలకు ఉచిత బస్సుల కోసం 3 వేల 600 వందల కోట్ల రూపాయలు 2400 కోట్లతో 200 ఉచితంగా రాజీవ ఆరోగ్య శ్రీ పథకానికి 90 లక్షల కుటుంబాలకు సహాయంసంవత్సరానికి 1000 కోట్ల రూపాయలతో రాజీవ ఆరోగ్య శ్రీ సేవలు.22,500 కోట్లు ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించాము, రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఖానాపూర్ లో 200 కోట్లతో యంగ్ ఇండియన్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలో 1980 నుండి అనుబంధం ఉందని త్వరలో రాష్ట్రంలో 44 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలను ఏర్పాటు చేస్తామని బట్టి విక్రమార్క అన్నారు పెండింగ్లో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతి సాగునీరు ప్రాజెక్టు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 22,000 కోట్లతో రుణమాఫీ చేశామని ఇందిరమ్మ ఇళ్ల కోసం 22 500 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, పిసిసి సభ్యులు, శ్రీనివాస్ గౌడ్, సూదిని రామ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ యాట గీత, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,యాట నరసింహ, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, ఎండి అజీమ్, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, మోతిలాల్ నాయక్, సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,సంజీవ్ యాదవ్, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రాహుల్,మాజీ సర్పంచ్ రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,ఎన్ ఎస్ ఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిన్న యాపిల్.. నేడు శామ్‌సంగ్




భారత్‌లో తయారైన ఐఫోన్లను అమెరికాలో ఎక్కడ విక్రయించినా ఇరవై ఐదు శాతం సుంకం విధిస్తానని యాపిల్ కంపెనీని హెచ్చరించిన కొన్ని గంటలకే దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శామ్‌సంగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. శామ్‌సంగ్ సహా అమెరికా వెలుపల తయారయ్యే ఏ కంపెనీ ఫోన్ అయినా వాటికి టారిఫ్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఓవల్ కార్యాలయం వెలుపల ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ 'మరిన్ని కంపెనీలూ సుంకాలు చెల్లించాల్సిందే. అది శామ్‌సంగ్ కావచ్చు. ఐఫోన్‌ను ఉత్పత్తి చేసే మరో కంపెనీ కావచ్చు. ఆ కంపెనీలు తమ ఫోన్లను ఇక్కడ తయారు చేస్తే సుంకం ఉండదు' అని చెప్పారు. యాపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు సుంకాల విషయాన్ని గతంలోనే చెప్పానని ట్రంప్ అంతకుముందు అన్నారు. 'అమెరికాలో విక్రయించే మీ ఐఫోన్లు ఇక్కడే తయారు కావాలని, అంతే కానీ భారత్‌లోనో మరో చోటో తయారైతే సుంకాలు విధించక తప్పదని చాలాకాలం క్రితమే ఆయనకు తెలిపాను. ఒకవేళ వేరే దేశంలో ఐఫోన్‌ను తయారు చేస్తే యాపిల్ కంపెనీ కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుంది' అని అన్నారు. యాపిల్ కంపెనీ భారత్‌కు వెళ్లి అక్కడ ప్లాంట్లు నిర్మిస్తే తనకేమీ అభ్యంతరం లేదని, అయితే అది టారిఫ్ లేకుండా అమెరికాలో తన ఉత్పత్తులను అమ్మలేదని ఓవల్ కార్యాలయం వద్ద ట్రంప్ స్పష్టం చేశారు. 'ప్లాంట్లు నిర్మించడానికి భారత్ వెళతానని టిమ్ చెప్పారు. ఆయన భారత్ వెళితే ఓకే. కానీ మీరు టారిఫ్ లేకుండా ఇక్కడ ఐఫోన్లను అమ్మలేరు' అని ట్రంప్ అన్నారు.

## సిపి పేరుతో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ళు




**అగ్నిధార న్యూస్,( రామగుండం),:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల ఫోటో, పేర్లతో ఫేక్ ఫేసుబుక్, వాట్సాప్, అకౌంట్ క్రియేట్ చేసి అందరి ఫ్రెండ్ రిక్వెస్ట్ లను అక్సెప్ట్ చేసి వారిని డబ్బులు అడగడం, అధికారి ఫ్రెండ్, బంధువులు ఆర్మీ అధికారి ట్రాన్స్ఫర్ కావడం వలన ఇంటికి సంబందించిన సామాన్లు తక్కువ ధరకు అమ్మడం జరుగుతుంది అని, పుట్టినరోజు సందర్బంగా బహుమతులు పంపించే విధంగా చాట్ చేయడం, పోలీస్ అధికారి ప్రొఫైల్ ఫోటో చూసి వారే చాట్ చేస్తున్నారో అని నమ్మి మోసపోవద్దు అని ఎవరూ కూడా అకౌంట్‌కు డబ్బులు పంపొద్దని, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ పేట్రేగిపోతున్నారు. కొంత కాలం క్రితం దీనికి సామాన్యులే బాధితులుగా ఉండేవారు. కానీ ఇప్పుడు ప్రముఖులు, పోలీస్ అధికారుల పేరుమీద నకిలీ అకౌంట్లను తెరిచి వారే మాట్లాడుతున్నట్లు అవతల వారిని నమ్మించి డబ్బు అవసరం ఉన్నట్లు, తక్కువ ధరలో ఫర్నిచర్, ఇతర సామాన్లు పొందవచ్చు అని నమ్మించి సొత్తు కాజేచేస్తున్నారు. పోలీస్ అధికారి స్వయంగా చాట్ చేస్తున్నారనే భావన ఎదుటివారిలో కల్పిస్తున్నారు. పోలీస్ అధికారులు ఎవ్వరు కూడా తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లను యాక్సెప్ట్ చేయడం, చాటింగ్ చేయడం జరగదు. ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రామగుండం సీపీ ప్రజలను సూచించారు.

## నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్ ను ఉపయోగం లోకి తీసుకురావాలి

**మార్కెటింగ్, మున్సిపల్ కమిషనర్ కు**

**జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఆదేశం**




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణంలో అధునాతన పద్ధతుల్లో నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్ ను ఉపయోగంలో తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ తో సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలో అన్ని సదుపాయాల తో అధునాతనంగా సమీకృత మార్కెట్ నిర్మించడం జరిగింది. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో 32 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంక్, ఒక సూపర్ మార్కెట్ పెట్టుకోడానికి అవకాశం కలదు. మొదటి అంతస్తులో 49 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంకెట్ హాల్ పెట్టుకోడానికి నిర్మాణం జరిగింది. వీటితో పాటు విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్ల వంటి అన్ని సదుపాయాలతో దాదాపు 80 మంది కూరగాయల వ్యాపారులు కురుగాయలు అమ్ముకోవడానికి 6 ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయడం జరిగింది. చికెన్, మటన్ అమ్ముకునే వారికి 13 షాపులు ఏర్పాటు చేయడం జరిగింది. వీటన్నింటికి టెండర్ ద్వారా షాపులు, బ్యాంక్, సూపర్ మార్కెట్ తదితర వ్యాపారస్తులకు కేటాయించి సమీకృత మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని మార్కెటింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులకు ప్లాట్ ఫారం లు ఉచితంగా ఇవ్వడంతో పాటు విద్యుత్, తాగు నీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని అందువల్ల ఇప్పుడు బయట రోడ్డు పై అమ్ముకుంటున్న కూరగాయల రైతులు సమీకృత మార్కెట్ లో కూర్చుని అమ్ముకునే విధంగా తరలించాలని ఆదేశించారు. వ్యాపారస్తులు కమర్షియల్ షాపులు, బ్యాంకెట్ హాల్, సూపర్ మార్కెట్ పెట్టుకునే విధంగా ప్రకటన ద్వారా ప్రచారం కల్పించాలని మార్కెటింగ్ అధికారిని సూచించారు.జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్డియం సాయి తదితరులు పాల్గొన్నారు.

## తరుగుతో తంటాలు

**లారీకి 20 నుంచి 50 బ్యాగులు తరుగు**

**కలెక్టర్కు ఫిర్యాదు చేసిన రాజనగరం పిఎసిఎస్ రైతులు**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** సోమవారం రాజనగరం పిఎసిఎస్ రైతులువరి ధాన్యాన్ని తూకం చేసిన వాటిని రైస్ మిల్లర్లకు తరలిస్తే అక్కడ ఒక లారీకి దాదాపు 20 నుండి 50 బ్యాగులు అక్రమంగా తరుగుగా తీసేసి రైతులకు ఎనలేని నష్టాన్ని కలిగించినందుకు ఆదివారం రాజనగరం పీఏసీఎస్ కు సంబంధించిన రైతులందరూ వనపర్తి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి రైస్ మిల్లర్ల పై చర్యలు తీసుకోమని వినతిపత్రం ద్వారా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గొర్రెల కాపర్ల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ మార్క్ఫెడ్ డైరెక్టర్ విజయకుమార్ ఎక్స కౌన్సిలర్ అలివేలు గోపాల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంజయ్య యూత్ అధ్యక్షుడు కరుణాకర్ కుమ్మరి సత్తి కొండన్న బిజెపి నాయకుడు రవి గుద్దేటి బాలస్వామి కందూరు వెంకటేష్ సిహెచ్ నాగన్న వడ్డే బాలరాజు వడ్డే రామచంద్ర వడ్డే రవి ఉమ్మాల నరేష్ రొట్టెల అభిషేక్ పెండేమ్ మన్యం, అఖిలపక్ష టౌన్ అధ్యక్షుడు రామస్వామి, తిరుపతయ్య,వంశీ నక్క కృష్ణయ్య,పెండెం అంజన్నయ్య, బుద్దన్న, రైతులు పాల్గొన్నారు.

## అందరూ సహకరిస్తే భూ సమస్యలు పరిష్కరిస్తా



**అగ్నిదార న్యూస్ గండీడ్:** గండీడ్ మండల ప్రజలు నాయకులు అందరూ సహకరిస్తే భూ సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవ చేస్తానని నూతన తాసిల్దార్ మల్లికార్జునరావు అన్నారు. సోమవారం గండీడ్ మండల తాసిల్దార్ గా మల్లికార్జున్ రావు బాధ్యతలు చేపట్టారు నారాయణపేట నుండి బదిలీపై ఇక్కడికివచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయనను సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రతి రైతు సమస్య విని వారి పని చేసే విధంగా ప్రతి ఒక్కరూ తమ విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తనను నేరుగా కలిసి వారి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు

## మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహాయం

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాళ్ళ వెంకటయ్య అనే భవన కార్మికుడు అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని పంజుగుల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతి కుటుంబానికి సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,భవన కార్మిక సంఘం అధ్యక్షుడు భోజరాజు శ్రీనివాసులు,జంగయ్య,వార్డు సభ్యుడు వెంకటయ్య, పెరుమాళ్ల గోపాల్, రోడ్డ ప్రభాకర్ ,అంజి శ్యామ్,హరీష్,రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## 25 కోట్ల రూపాయలతో రామగుండం హైవే సర్వీస్ రోడ్ అభివృద్ధి పనులు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం హైవే లో చేపట్టిన సర్వీస్ రోడ్ విస్తరణ పనులను రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సోమవారం రోజున స్వయంగా పరిశీలించారు. ఈ పనులకు సుమారు రూ. 25 కోట్లు ఖర్చు అవుతుందని, నగర రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పరిశీలన అనంతరం ఎమ్మెల్యే (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) శాఖతోపాటు సింగరేణి మున్సిపల్ అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అత్యుత్తమ నాణ్యతతో, నిర్దేశిత కాలపట్టికలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రామగుండం హైవే అనేది స్థానిక ప్రజలకు మాత్రమే కాదు, పారిశ్రామిక అవసరాలకూ కీలక మార్గం. ట్రాఫిక్ భద్రత, వాహనదారుల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్ విస్తరణ ఎంతో అవసరం. ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు," అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.స్థానిక ప్రజలు అభివృద్ధి పనులను హర్షంగా స్వీకరిస్తున్నారని, ప్రజా సహకారంతో రామగుండం మరింత అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## పదవి ఉన్నా పదవి లేకున్నా ప్రజలతోనే

**తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం),:** ముస్త్యాల గ్రామం లో నీ బోర్ మోటార్ పూర్తిగా కాలిపోవడం తో గ్రామస్థులు మాజీ సర్పంచ్ లావణ్య ను మోటార్ కావాలని అడిగిన వెంటనే స్పందించి మోటార్ కొనిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ముందుంటానని అన్నారు. మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించి పదవి ఉన్నా లేకున్నా గ్రామ సేవే నా లక్ష్యం అని లావణ్య అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అలాగే నాకు పదవి ఉన్నా లేకున్నా, నేను గ్రామ సేవ చేయడంలో ముందు ఉంటానని అన్నారు. ముందు ముందు గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు

## పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి రిలీఫ్ ఫండ్,

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల కల్వకుర్తి మండలం,తర్నికల్ గ్రామం రజియా బేగం అనారోగ్యానికి గురి కావడం జరిగింది.వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సోమవారం గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 12,500/-రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును రజియా బేగం భర్త కల్వకుర్తి మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ రుక్నుద్దీన్ కి అందించారు. ఈ కార్యక్రమంలో టార్నికల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు,దేవయ్య, పరశురాములు,కృష్ణయ్యా, నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన బైకని పెంటయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం చుక్కపూర్ బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసు కొని వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ 3000 వేల రూపాయలు ,మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చుక్కాపూర్ ఎంపీటీసీ మాజీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చుక్కపూర్ పి ఎ సి ఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి చుక్కపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాలురి మలేష్, నాయకులు శ్రీధర్ రెడ్డి,దశరథం, చెన్నయ్య, బాల మల్లయ్య,విష్ణు,యాదయ్య, దశరథం, రాములు, తదితరులు నివాళులర్పిచ్చినారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని అజిలాపురం, కుందారం తండా, లాలు తొండ, గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధగొని రమేష్ గౌడ్ , ఆశ వర్కర్ కలమ్మ, సిద్ధగోని పరమేష్, బుడ్డ రాములు, ఆర్కే గౌడ్, కుమార్, ఎండి ఖాజాబీ, కాలే నరసింహ, ఎండి జాఫర్, నిరంజన్, లింగం కేశముని పరమేష్, కొప్పుల యాదయ్య మహేష్, రామచంద్రి, దాములా నాయక్, రమేష్ నాయక్ వెంకటేష్ నాయక్ గ్రామ పెద్దలు మహిళలు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు,

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అగ్నిధారన్యూస్ కల్వకుర్తి** వెల్దండ మండల కేంద్రంలో కురుమిద్ద మంగమ్మా అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం తన్నీరు అకస్మాత్తుగా మృతి చెందారు ఈ విషయం తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరమర్శించి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు .ఈ సందర్భంగా మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని నేనున్నానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో, కొయ్యల పుల్లయ్య, సిమ్ముల తిరుపతిరెడ్డి, ఎండి రషీద్, మారేపల్లి శ్రీను, కొండిగారి శ్రీను, చంద్రయ్య, దాసరి మహేష్, రేవల్లి రాజు, మట్ట నాగార్జున, మట్ట శివ గౌడ్, పుట్ట శివ, ఎం డి సమీర్, మట్ట భరత్,తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్షంగా విడుదల చేసిన బదిలీ సర్క్యులర్ను రద్దు చేయాలి

**జి ఎల్ బి కే ఎస్ - ఐఎఫ్టియు**
**వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ**




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సింగరేణి కంపెనీ ఏకపక్షంగా విడుదల చేసిన బదిలీ సర్క్యులర్ను రద్దు చేయాలని జి ఎల్ బి కే ఎస్ - ఐఎఫ్టియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్జి టు డివిజన్ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్టియు) సమావేశం యూనియన్ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి కంపెనీ ఇటీవల ఏకపక్షంగా విడుదల చేసిన నూతన బదిలీ సర్క్యులర్ను రద్దు చేయాలని ఇందులో ఉన్నటువంటి నిబంధనలు ఒక కార్మికుడు తనకున్న ఇబ్బందులతో యాజమాన్యానికి దరఖాస్తు చేసుకొని ఒక బావి నుండి మరో బావికి ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి దరఖాస్తు చేసుకుంటే కనీసం నాలుగు సంవత్సరాలు కంపనీ సర్వీస్ ఉండాలనేటువంటి నిబంధన అదే విధంగా కార్మికుల అండర్స్టాండింగ్ తో చేసుకుంటున్నా మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు నాలుగు సంవత్సరాలు పెట్టిన నిబంధనలు తొలగించాలన్నారు. పాత విధానం పాత సాంప్రదాయాన్ని కొనసాగించాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను సంప్రదించకుండా సరాసరిన సర్క్యులర్లు జారీ చేసి కార్మికుల మనోభావాలపై దెబ్బకొట్టే ప్రయత్నం సింగరేణి యాజమాన్యం చేయకూడదని, కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారంగా సింగరేణి యాజమాన్యం గుర్తించిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలతో మాట్లాడి చర్చించి ఫైనల్ చేసి అధికారులకు విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. కనుక వెంటనే ఆలోచించి ఈ నూతన బదిలీ సర్క్యులర్ను రద్దు చేయాల్సిందిగా మరొకసారి సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో బి అశోక్, ఈ నరేష్, ములకల లింగన్న ,దుర్గం చంద్రన్న, దుర్గం పోచయ్య, కే బాబు, సంజీవ్, జి వినోద్, ఎస్ నాగరాజ్, ఈ ప్రకాష్,తదితర కార్మికులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సిపిఎం పార్టీ కల్వకుర్తి కమిటీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈరోజు వరకు రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం కింద మూడు విడతలు గా ఇవ్వాల్సి ఉన్నదని కానీ ఒక విడత మాత్రమే అది కొంతమంది రైతులకు మాత్రమే అందినదని అన్నారు. అంతే కాకుండా 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని అది కూడా సగం సగం మాత్రమే జరిగినదని మరియు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల ధాన్యం కొన్నప్పటికీ తాలు, తడిసిన ధాన్యం పేరుతో క్వింటాలకు 10 ,12 కిలోలు తరుగుతీస్తూ రైతులను దోపిడీకి గురి చేశారని అన్నారు.కావున ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది ముందస్తుగా వర్షాలు కురుస్తున్నాయి విత్తనాలు నకిలీ విత్తనాల పేరుతో రైతులను మోసం చేసే అవకాశం ఉంది కాబట్టి సకాలంలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రంలో పేర్కొనడం జరిగినది. గతంలో సక్రమంగా రుణమాఫీ రైతు భరోసా ద్వారా డబ్బులు అందక ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది కాబట్టి ప్రభుత్వం పట్టించుకోని వెంబడే రైతుబంధు డబ్బులు ఇస్తూ అందరికీ చెప్పిన ప్రకారం రుణమాఫీ చేసి నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య పులిజాల పరశు రాములు, సి. బాల్రెడ్డి సిఐటియు భవన నిర్మాణ కర్మ సంఘం నాయకులు శ్రీనివాసులు, ప్రభాకర్ ,రాజు, మరియు ప్రజానాట్యమండలి కళాకారుడు జగన్, సిఐటి నాయకులు మల్లేష్, వెంకటయ్య, జంగయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## నెలలోపు మారు పేర్ల బాధితుల సమస్య పరిష్కరించాలి

**72గంటల దీక్ష చేపడతాం**
**సింగరేణి పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గంట**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** సింగరేణి మారుపేర్ల విజిలెన్స్ బాధితుల సమస్యను పరిష్కరించి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని సింగరేణి పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గంట సత్యనారాయణ,నాయకులు గుమ్మడి కుమారస్వామి డిమాండ్ చేశారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.సింగరేణి ప్రాంతంలో 10 వేలకు పైగా ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందని,ఇందు కోసం కొత్త భూగర్భ గనులను ఏర్పాటు చేయడం,అవసరమైతే అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఎంతో మంది కార్మికనేతలు అశువులు బసారని,ఇప్పటి మాత్రం ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పూర్తిగా హరింపజేసే పనికి పూనుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మారుపేర్ల బాధితులు విజిలెన్స్ సమస్యతో ఉద్యోగాలకు దూరమైన సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించే వరకు తాము పోరాటం చేస్తామని,ఇందులో పార్టీలకు,యూనియన్ లకు అతీతంగా కలిసివచ్చి పనిచేయాలని కోరారు.సింగరేణి వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో పూర్తి స్థాయి కమిటీని వేస్తామని, అనంతరం భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.సింగరేణిలో పదేళ్లుగా జరిగిన అనేక అవినీతి అక్రమాలను బయటకు తీయడానికి సమితి పనిచేస్తుందని స్పష్టం చేశారు.మారుపేర్ల బాధితులకు ఉద్యోగాలు వచ్చేవరకు తాము విశ్రమించలేదు లేదని తేల్చి చెప్పారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి నెలలోపు మారుపేరు బాధితుల సమస్యను పరిష్కరించి వారికి ఉద్యోగాలు ఇవ్వాలని,లేనిపక్షంలో 72 గంటల పాటు దీక్ష చేపడతామని వారు హెచ్చరించారు.విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు వంగ లక్ష్మీపతి గౌడ్,పులి మధు,నరేష్,వెంకటేష్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పిస్టల్ షూటింగ్ పోటీల్లో రాణించిన పోలీస్ అధికారి కుమార్తె మేఘన



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన పిస్టల్ షూటింగ్ పోటీల్లో రాణించి కాంస్య పతకం సాధించిన ఏసీపీ సాదుల సారంగ పాణి కుమార్తె మేఘన సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ని మర్యాద పూర్వకంగా కలవగా సీపీ ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే... టిజిపిఎ హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న ఏసీపీ సారంగపాణి కుమార్తె గత కొన్ని సంవత్సరాలుగా పిస్టల్ షూటింగ్‌లో ఐ ఎస్ ఎస్ ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్ 2023, జర్మనీ, జట్టు బంగారు పతకం, ఆసియా ఛాంపియన్‌షిప్ 2023, దక్షిణ కొరియా, జట్టు వెండి పతకం, ఐ ఎస్ ఎస్ ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఐ ఎస్ ఎస్ ఎఫ్ దక్షిణ కొరియా 2023లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. 3 జాతీయ ఛాంపియన్‌షిప్ పతకాలు మరియు బహుళ తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పతకాలు: జూనియర్ వ్యక్తిగత కాంస్య, జూనియర్ సివిలియన్ కాంస్య, సీనియర్ జట్టు వెండి, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కాంస్య పతకం సాధించడం జరిగింది. విలువిద్యలో జాతీయ స్థాయి పోటీల్లో తన సత్తా చాట్టడం జరిగింది..ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ తన కార్యాలయములో సాదుల మేఘన ని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ పిల్లలను క్రీడల్లో వున్న ఆసక్తి గమనించి వారిని ప్రోత్సహించాలని, ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు సైతం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిమచడంతో పాటు క్రీడల్లో రాణించేందుకు పూర్తి సహకారం అందించడం సంతోషదాయకమని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరం



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం మే 26** మందమర్రి ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన,కార్యక్రమంలో నెల రోజులపాటు నిర్వహించుకున్న డబ్ల్యూ.పి.ఎస్ జీ.ఏ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరము మందమర్రి,బెల్లంపల్లి, సోమ గూడెం, రామకృష్ణాపూర్, స్టేడియాలలో వాలీబాల్ అథ్లెటిక్స్ ఫుట్ బాల్ వంటి క్రీడలలో నిష్ణాతులైన కోచులను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి, మందమరి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరై విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు, క్రీడలలో రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర దృఢత్వానికి కూడా తోడ్పడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో.. పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షులు రమేష్, స్పోర్ట్స్ గౌరవ సెక్రెటరీ కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ శ్రీనివాస్,గ్రౌండ్ ఇన్చార్జ్ తిరుపతి, మరియు కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లలను బడిలో చేర్పించండి

**ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి సి హెచ్ వెంకటరమణ మాట్లాడుతూ, గ్రామంలోని బడి బయటి పిల్లలందరూ బడిలో ఉండాలని ఏ ఒక్కరు కూడా బడికి దూరంగా ఉండకూడదని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నదని టెక్స్ట్ బుక్కులు నోటుబుక్కులు, యూనిఫామ్స్ మధ్యాహ్న భోజనము ,ఆట వస్తువులు బోధనోపకర ణాలు సమకూర్చి నాణ్యమైన విద్యను అందించడానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నదని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ వంటి సంస్థల్లో వెయిటేజీ కూడా ఉంటుందని గత సంవత్సరం మార్చాల పాఠశాలలో 500 కంటే ఎక్కువ మార్కులు 17 మందికి వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీనివాసులు ,ఆనంద్ కుమార్ ,పాండు పిఎస్ హెడ్మాస్టర్లు చంద్రశేఖర్, రవీందర్ ఉపాధ్యాయు లు శ్రీనివాసులు వెంకటేశ్వర్లు సరిత,రాజేష్ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు విద్యాభి మానులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాలలో 12 మంది డిప్యూటీ తహసీల్దార్‌ల బదిలీ..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 26** మంచిర్యాల జిల్లాలో 12 మంది నాయబ్ తహసిల్దార్లను బదిలీ చేస్తూ..కలెక్టర్ దీపక్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంతోష్ పెద్దపల్లి నుంచి మందమర్రికి, బైరెడ్డి స్వప్న పెద్దపల్లి నుండి బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయం, వరలక్ష్మి మంచిర్యాల నుంచి మంచిర్యాల (ఎపిక్) కు, వివి ఆర్ కే డి ప్రసాద్ తాండూర్ నుంచి మంచిర్యాలకు,సాయి కృష్ణ డి సి ఎస్ ఓ మంచిర్యాల నుంచి వేమనపల్లికి, పోచయ్య వేమనపల్లి నుంచి కన్నేపల్లికి, అతిష్ లక్షెట్టిపేట నుంచి హాజీపూర్ కు, సంతోష్ కుమార్ డీఎం సివిస్ టిజిఎస్సి ఎస్ఎల్ మంచిర్యాల నుంచి జైపూర్ కు, కల్పన బెల్లంపల్లి నుంచి తాండూర్ కు,మాధవి జైపూర్ నుంచి డిఎం సివిల్ సప్లై టి జి ఎస్సీ ఎస్ఎల్ మంచిర్యాలకు, శ్రావణి మంచిర్యాల (ఎపిక్) నుండి లక్షెట్టిపేటకు,హమీద్ బెల్లంపల్లి (ఎపిక్) నుంచి బెల్లంపల్లి కి బదిలీ అయ్యారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించినఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డు భగత్ సింగ్ నగర్ చెందిన మహేశ్వరమ్మ కుమారుడు భరత్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘా రెడ్డి ఇంటి దగ్గరికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించిరూ. 5000ల ఆర్థిక సాయం అందజేసి వారికి మనోధైర్యం ఇచ్చారు. అనంతరం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపు నుండి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్,మాజీ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



**అగ్నిధారన్యూస్ ( పెద్దపల్లి )** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కలవేన రాజకుమార్ (విశ్వసనీయ సమాచారం మేరకు) వేరే గ్రామంలో హార్వెస్టర్ నడిపి రెండు రోజుల క్రితం సొంత గ్రామం కొత్తపల్లికి వచ్చాడు. ( కారణం తెలియదు ) మనస్థాపానికి గురి కావడంతో సోమవారం కొత్తపల్లి నుండి పెద్దపల్లికి వచ్చి పురుగుల మందు మోనో క్రోటోపాస్ కొనుక్కొని ఎల్లమ్మ చెరువు దగ్గరి ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ వద్దాకు వెళ్లి సుమారు 12 గంటల ప్రాంతంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మృతుని సన్నిహితులకు సమాచారం తెలవగా వెళ్లి పెద్దపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించారు .పేషెంట్ కడిషన్ సిరీస్ గా ఉందని మెరుగయిన చికిత్స కోసం కరీంనగర్ హాస్పిటల్ కు తరలించగా, మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మంగళవారం 27 మే 2025
http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# కార్మికులను బెదిరిస్తే ఉత్పత్తి రాదని అధికారులు తెలుసుకోవాలి

జిడికె వన్ ఇంక్లైన్ లో కార్మికుల ను బెదిరిస్తున్న అధికారుల పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలి.

అండర్ గ్రౌండ్ అలవెన్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.

గని మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు.



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణి యాజమాన్యం తమ సంస్థాగత అవసరాల నిమిత్తం అండర్ గ్రౌండ్ ఉద్యోగులను ఉపరితల పనులకు వినియోగించుకుంటున్న వారికి అండర్ గ్రౌండ్ అలవెన్స్ చెల్లించడం లేదని, వారికి అండర్ గ్రౌండ్ అలవెన్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. సోమవారం జిడికె వన్ ఇంక్లైన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణిలో సర్ఫేస్ ఐరన్ బొగ్గు బంకర్ నిర్మాణం, ప్యాచ్ వెల్డింగ్ మరియు ఇతరత్రా ఉపరితల పనులను ఏరియా వర్క్ షాప్ లేదా ఉపరితల ఉద్యోగులతో చేయించుచున్నారని, కాని ఈ మధ్యకాలంలో "జిడికె 1వ ఇంక్లైన్ లో యాజమాన్యం అండర్ గ్రౌండ్ ఉద్యోగులను ఒత్తిడి చేసి సంస్థాగత అవసరాలు అంటూ సర్ఫేస్ లోని పనులను చేయించుకుంటూ అండర్ గ్రౌండ్ భత్యాన్ని యాజమాన్యం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. నేషనల్ కోల్ వేజు అగ్రిమెంట్ - 11,అధ్యాయం ం4,1-0 ప్రకారంగా బొగ్గు గనుల చట్టం 1952 మార్గదర్శకాలతో రూపొందించబడిన నియమాలు మరియు నిబంధనలలో నిర్వచించిన విధంగా అండర్ గ్రౌండ్ ఉద్యోగులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను చెల్లించాలని ఉందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సెక్షన్ 4ం2ం0 ప్రకారం పునరుద్ధరించిన మూల వేతనంపై 11.25 శాతం అండర్ గ్రౌండ్ భత్యాన్ని చెల్లించాలని, .బొగ్గు గనుల చట్టం1952 ,సెక్షన్ 49 ప్రకారంగా నిబంధనలలో పేర్కొన్న విధంగా అండర్ గ్రౌండ్ ఉద్యోగుల హక్కులకు /భత్యాలకు /రాయితీలకు/వెసులుబాట్లకు ఇతర చట్టాలు, అవార్డులు, ఒప్పందాలు,సేవా ఒప్పందాల పెరుతోగాని,బూచితోగాని భంగం కలిగించరాదని, పొందుచున్న ,ఆచరణలో ఉన్న హక్కులను కాలరాయవద్దని ఉందని ఆయన అన్నారు. సెక్షన్ 52ం2 లోని ఉపవిభాగం (1) ప్రకారం క్యాలండర్ ఇయర్ లో అండర్ గ్రౌండ్ మైన్ లో కనిష్టంగా 190 రోజులు విధులను నిర్వహించిన ఉద్యోగులను అండర్ గ్రౌండ్ ఉద్యోగులుగా పరిగణించాలని ఉందని, కనుక.ఈ విషయంలో యాజమాన్యం స్పందించి జిడికె 1వ ఇంక్లైన్ లో సంస్థాగత అవసరాల నిమిత్తం సర్ఫేస్ పనులను చేస్తున్న అండర్ గ్రౌండ్ ఉద్యోగులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను చెల్లింపు చేయగలరని గని మేనేజర్ కు ఇచ్చిన వినతి పత్రం లో కోరడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా జిడికె వన్ ఇంక్లైన్ లో కార్మికుల ను అధికారులు ఉత్పత్తి విషయం లో బెదిరింపు లకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కంపెనీ నియమావళి ప్రకారం కార్మికుల కు విధులు నిర్వహించే విధంగా అధికారులు మసులుకోవాలని, కార్మికుల ను బెదిరిస్తే ఉత్పత్తి రాదని, కార్మికుల కృషి తోనే ఉత్పత్తి పెరుగుతుందనే విషయం అధికారులు తెలుసుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల వల్లే కంపెనీ కి లాభాలు వస్తున్నాయని, అధికారులు బెదిరిస్తే ఉత్పత్తి రాదని ఆయన సూచించారు. కార్మికుల ను ఉత్పత్తి కోసం బెదిరింపు దోరణి ని అధికారులు మానుకోవాలని ఆయన సూచించారు, లేకుంటే ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, నందిని నరేశ్, ఏగోళపు శంకరయ్య నగేష్, కొప్పుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకం






**లైసెన్సు సర్వేయర్ల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**అగ్నిధారన్యూస్"(సంగారెడ్డి)"** ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన చట్టం భూభారతిలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ జిల్లా మహిళా సమైక్య భవన్లో లైసెన్సు సర్వేర్లు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ వ్యక్తికి ఆధార లాగా భూమికి భూదార్ ఉందని, భూమిలోని ప్రతి కమతానికి మ్యాప్ కీలకం కావడంతో సర్వేయర్లు చాలా అవసరం అన్నారు. క్షేత్రస్థాయిలో సర్వేయర్ పని కీలకమని భూమి క్రయ విక్రయాల్లో,భూ బదిలాయింపుల్లో, రిజిస్ట్రేషన్ మ్యూటేషన్, సరిహద్దుల నిర్ణయంలో, మ్యాపుల తయారీలో సర్వేయర్ల కీలక భూమిక అన్నారు.జిల్లావ్యాప్తంగా 298 మంది లైసెన్సు సర్వేర్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 166 మందిని మొదటి దశలో శిక్షణ కార్యక్రమం అందిస్తున్నామన్నా రు. మిగతా 132 మందిని రెండవ దశలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సర్వేయర్లు ఈ 50 రోజుల శిక్షణ కార్యక్రమంలో సాంప్రదాయ, నూతన, టెక్నాలజీ సర్వేలను నేర్చుకోవాలన్నారు. సర్వేలలో టెక్నాలజీని జోడించాల న్నారు. సర్వేయర్లు సర్వేలపై మంచి జ్ఞానాన్ని సంపాదించుకావా లన్నారు.రైతుల సమస్యలపై మీకు ముఖ్యమైన బాధ్యతలు నిర్వర్తించబోతున్నారని వాటిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.అనంతరం శిక్షణ పొందుతున్న సర్వేయర్లకు స్టేషనరీ ఫైల్ లని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ డి సర్వే ల్యాండ్ రికార్డు ఐనేష్, సంబంధిత అధికారులు,లైసెన్స్ సర్వేయర్లు , తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్ డేట్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూన్ లో కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ కోసం మెగా క్యాంప్.**

**జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మే-26:**ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జూన్ 3వ సోమవారం నాడు ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసుకునేందుకు మెగా క్యాంప్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం స్కూల్స్ స్టార్ట్ చేశాక క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్రా, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఈడిఎం కవిత , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువుకి సహాయం

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిపల్లె గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన ముక్కెర లక్ష్మి-వెంకటేష్ ల కూతురు వైష్ణవికి వైద్య ఖర్చుల నిమిత్తం .5564/- రూపాయల నగదుతో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, 25కిలోల బియ్యం, అదే గ్రామానికి చెందిన పిడుగు రాములు 58సం"ల వయసు ఇటీవల అనారోగ్యం కారణంగా చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి 25కిలోల బియ్యం, అలాగే స్థానిక కమాన్పూర్ గ్రామపంచాయతి ఇస్లాం నగర్లోని పేద కుటుంబానికి చెందిన ఫహీమ్ కూతురు పర్వీన్ వివాహానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం .5564 రూపాయల నగదును సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్పూర్ మండల మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా వారి ఇంటికి వెళ్లి ఒక్కో కుటుంబానికి సహాయాలు అందజేసి ముందు ముందు వారికి అండగా ఉంటానని తెలియజేసారు. అలాగే ఈ సహాయ కార్యక్రమాలు ఎలాంటి స్వార్థం, లాభాపేక్ష లేకుండా తను నిజాయితీగా సంపాదించిన స్వంత ఆదాయం నుంచే నిస్వార్థంగా సేవ చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్ర శేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, గుంజపడుగు నవీన్, కామ సంతోష్ లతో పాటు రఫీక్, లల్లు భాయ్, దేవునూరి చంద్ర మౌళి, ఆడెపు రాజేష్, ఖాజా పాషా, రాచకొండ శ్యామ్, కురిమిల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు జిలుగుల పంపిణీ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా జోగిపేట డివిజన్ వ్యవసాయ కార్యాల యంలో రైతులకు జిలుగుల పంపిణీ చేయడం జరిగింది. మండలంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులకు జిలుగులు విత్తనాలు 50% రాయితీతో రైతులకు అందించడం జరుగుతుందని వ్యవసాయక సంచాలకులు జి రమాదేవి తెలియజేశారు.డివిజన్ పరిధిలో ఆందోల్, పుల్కల్, హత్నూర, వట్టిపల్లి, పరిధిలో వ్యవసాయ కార్యాలయంలో జిలుగులు నిలువ అందుబాటులో ఉన్నాయి రైతులకు ఎవరికైనా కావలసినవారు ఆయా మండల వ్యవసాయ కేంద్రాలలో విత్తనాలు జిలుగులు స్టాకు నిల్వ ఎక్కువగా ఉంది.ఒకవేళ సరిపోలేని పక్షంలో జిల్లా వ్యవసాయ అధికారుల వద్ద విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.కావలసిన రైతులు మీ మీ మండలాలలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని వాడడంలో రైతులకు పంట దిగుబడులు పెరుగుతాయని ఈ సందర్భంగా ఆమె తెలియజేయడం జరిగింది. వ్యవసాయ అధికారులు శ్రీహరి, లక్ష్మీకాంత్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు, చిట్యాల మధు, తుడుం యాదయ్య, అశోక్, కాలేదు,రొయ్యల శీను, హనుమంత్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

## విజ్ఞాన నిలయంగా మంథని

**ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి ....**

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు.**

**స్థానిక యువత నైపుణ్యం పెంపోందించి పరిశ్రమల స్థాపనకు కృషి.**

**గ్రామీణ ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు.**



**అగ్నిధారన్యూస్,మంథని, మే-26:** ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని పట్టణంలో బాస్ డిపో సమీపంలో డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,**

టీ వర్క్స్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సాంకేతికత పరంగా వారికి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు.మంథని పట్టణంలో టీ వర్క్స్ బృందం నుంచి 3 శిక్షకులను నియమిస్తామని, భావితరాలకు విజ్ఞాన నిలయంగా మంథని ప్రాంతం నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.మన జిల్లా పరిధిలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను పరిశీలించేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా వీటిని వినియోగించుకోవాలని అన్నారు.రైతులకు ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి వారికి వచ్చే వివిధ ఆలోచనలు కూడా కార్యరూపం దాల్చేందుకు సహకారం అందిస్తామని అన్నారు. ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ కు దాదాపు 250 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతమైన మంథనిలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ తీసుకొని వచ్చామని, భవిష్యత్తులో ఇక్కడ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని చూపించి అనేక కంపెనీలను తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రోజు వారి జీవనంలో మనకు ఉన్న అనేక సమస్యలను సాంకేతికతను వినియోగించి చిన్న చిన్న మార్పులు చేస్తే పరిష్కారం అవుతాయని మనకు ఆలోచన వస్తుందని, అటువంటి ఆలోచనలను వాస్తవ రూపంలో దాల్చేందుకు సహకారం అందించే దిశగా టీ వర్క్స్, డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ బృందం ఆధ్వర్యంలో ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు వచ్చే నూతన ఆలోచనలను ఇక్కడ ఉన్న ప్రోటో టైపింగ్ యంత్రాల మెషిన్స్ ద్వారా తయారీకి ప్రయత్నిస్తామని అన్నారు. రోజువారి సమస్యల పరిష్కారం ఆలోచనలు ముందుగా చిన్న స్థాయిలో తయారుచేసి సరిగ్గా పని చేసినట్లయితే పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు సహకారం అందుతుందన్నారు.డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ కు వయసుతో సంబంధం లేకుండా వినూత్న ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చి వినియో గించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సంచాలకులు జోగేందర్, ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## కన్నప్పలో ప్రభాస్..
## రెబల్ స్టార్ పాత్ర నిడివిపై మంచు విష్ణు కామెంట్స్

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కించిన చిత్రం కన్నప్ప. ఈ మూవీ ఇప్పటికే రిలీజ్ కావాల్సి ఉండగా.. ప్రీ ప్రొడక్షన్ కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చేనెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. రిలీజ్‌కు ఇంకా నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఈ సినిమా ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు మంచు విష్ణు. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన మంచు విష్ణు.. ప్రభాస్ రోల్ గురించి ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ 30 నిమిషాల పాటు అతిథి పాత్రలో కనిపిస్తారని మంచు విష్ణు తెలిపారు. కన్నప్ప 3 గంటల 10 నిమిషాల రన్‌టైమ్‌ను కలిగి ఉందని అన్నారు. కన్నప్ప పరివర్తనలో కీలక పాత్ర పోషించే దైవిక వ్యక్తిగా ప్రభాస్ నటించారని వెల్లడించారు. ఈ సినిమాను ఆధ్యాత్మిక మార్గంలో బయలుదేరే ఒక నాస్తికుడి గురించిన పౌరాణిక కథగా తెరకెక్కించినట్లు తెలిపారు. ప్రభాస్‌కు మోహన్ బాబుతో ముఖ్యమైన సన్నివేశాలు ఉన్నాయని వివరించారు. మోహన్ లాల్ పాత్ర 15 నిమిషాలకే పరిమితం అయినప్పటికీ.. బలమైన భావోద్వేగాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ అతిథి పాత్రలలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి శ్రీ-కాళహస్తి అనే పాటను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సాంగ్ మే 28న విడుదల కానుంది. ఈ భక్తి గీతంలో విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా పాడారు. ఈ పాటకు స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందించారు. ఆధ్యాత్మికంగా ఈ పాట ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా.. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, అర్పిత్ రంకా, ప్రీతి ముఖుందన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో వైరల్ అవుతోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా నవీన్ పొలిశెట్టికి ప్రమాదం కారణంగా ఆలస్యమైంది. తాజాగా మేకర్స్ చాలా రోజులకు రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 26న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తుండటం చూడొచ్చు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

**ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా..?**

రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై అంచనాలు అమాంతం చేస్తోంది.




## మ్యాడ్ స్క్వేర్ తర్వాత గ్యాంబ్లర్స్.. టీజర్ చూశారా?




మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల ఫేమ్ సంగీత్ శోభన్ హీరోగా రూపొందిన చిత్రం 'గ్యాంబ్లర్స్'. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదలైంది. ఒక ఐలాండ్‌లో జరిగే జూదం చుట్టూ ఈ మూవీ కథ తిరుగుతుంది. కేఎస్‌కే చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ప్రశాంతి చారులింగ హీరోయిన్‌గా, రాకింగ్ రాకేశ్ ముఖ్యపాత్రలో నటించారు. సునీత, రాజ్‌కుమార్ బృందావనం నిర్మించారు. నిర్మాణానంతర పనులు తుది దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. టీజర్ చూస్తే కథలో అనేక థ్రిల్లింగ్ అంశాలతో పాటు ట్విస్ట్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉన్నాయి.

## అంచనాలు పెంచేసిన అడివి శేష్ డెకాయిట్




టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోస్‌లో అడివి శేష్ ఒకరు. ఇప్పటి వరకు ఆయన చేసిన చిత్రాలన్నీ కూడా వైవిధ్యంగా ఉంటాయి. అయితే ఈ హీరో నుండి సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ప్రస్తుతం మనోడు రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో ఒకటి గూఢచారి సినిమాకు సీక్వెల్ గా జీ2 కాగా, మరొకటి డెకాయిట్. ఈ రెండు సినిమాలు ఇప్పుడు షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లో ముందుగా జీ2 ముందు మొదలు కాగా, ఆ చిత్రమే ఫస్ట్ రిలీజవుతుందని అందరూ అనుకున్నారు. కాని జీ2 కన్నా ముందు డెకాయిట్ రిలీజ్ అవుతుంది. ఈ మూవీని డిసెంబర్ 25న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ ద్వారా తెలియజేశారు. మోస్ట్ అవెయిటెడ్ యాక్షన్ డ్రామాగా 'డెకాయిట్' రూపొందుతుండగా, దీనికి ఒక ప్రేమ కథ అనేది ట్యాగ్‌లైన్. షానిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. తాజాగా మూవీ నుండి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో అడివి శేష్ తన నటనతో మరోసారి ఆకట్టుకున్నాడు. గ్లింప్స్ అయితే మూవీపై భారీ అంచనాలు పెంచేసింది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం కోసం సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శేష్ నటించిన క్షణం , గూఢచారి సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసిన షానియల్ డియో డైరెక్టర్ గా ఈ డెకాయిట్ చిత్రం తెరకెక్కుతుండడం విశేషం.. సుప్రియ యార్లగడ్డ , సునీల్ నారంగ్ సంయుక్తంగా ఈ చిత్నాన్ని నిర్మిస్తున్నారు. మూవీ మాత్రం పెద్ద హిట్ అవుతుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఆ మధ్య శృతి హాసన్ ఇందులో నటిస్తుందని పోస్టర్ ద్వారా తెలిపారు. కాని తర్వాత ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుందని తెలిసింది. డేట్స్ ఇష్యూతో పాటు అడివి శేష్ కూడా కారణం అని తెలుస్తోంది. అడవి శేష్, శృతి హాసన్‌ను కలిసి స్క్రీన్‌పై చూడొచ్చని అంచనాలు పెంచుకున్న ప్రేక్షకులకు నిరాశే మిగిలింది.




Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com